జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి సోమవారం 29 డిసెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 281 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సుపరిపాలనకు రామరాజ్యమే

# బెంచ్ మార్క్

- అయోధ్య బాలరాముడిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు
- అయెధ్యలో సీఎం చంద్రబాబు పర్యటన
- సీఎం చంద్రబాబుకు సాదర స్వాగతం పలికిన యూపీ, ఆలయ అధికారులు
- అయోధ్యలో శ్రీరాముడిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు
- యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాలనపై ప్రశంసలు
- 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో యూపీ, బీహార్ కూడా కీలకమన్న చంద్రబాబు



**అమరావతి**

రెండేళ్లలో అయోధ్య రామ మందిరం దేశంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా అవతరిస్తుందని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. నేడు అయోధ్య రామాలయంలో బాలరాముడిని దర్శించుకున్న చంద్రబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ నిర్మాణ విశేషాలను చంద్రబాబుకు నిర్వాహకులు వివరించారు. రామ జన్మభూమిలో రాముడిని దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు చేసే భాగ్యం కలిగిందని సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. శ్రీరాముని విలువలు, ఆదర్శాలు కాలాతీతమైనవని అవి అందరికీ శాశ్వతమైన పాఠాలని చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాలనపై చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. అంతకుముందు అయోధ్య చేరుకున్న చంద్రబాబుకు యూపీ, అయోధ్య దేవాలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆధ్యాత్మిక హబ్‌గా అయోధ్య: మంచి పాలనను మనం రామరాజ్యంతో పోల్చుతూ - మిగతా3లో



## త్వరలోనే భారత్ నుంచి మలేరియాను పూర్తిగా తొలగిస్తాం

- భారత్‌లో మలేరియా కేసులు 97 శాతం తగ్గాయి
- అతి త్వరలో దేశం నుంచి పూర్తిగా మలేరియాను తరిమేస్తాం
- ఆయుష్మాన్ భారత్, మిషన్ ఇంద్రధనుష్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల వల్లే ఈ విజయం సాధ్యమైంది
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా



## దేశానికి గర్వకారణం 2025

- ఈ సంవత్సరం దేశానికి అమితమైన ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది
- ప్రతి భారతీయుడు గర్వంగా తలెత్తుకునే ఎన్నో ఘట్టాలు ఈ ఏడాదిలో చోటుచేసుకున్నాయి
- దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ, ప్రపంచంలో తన స్థానాన్ని మరింత ఉన్నతంగా నిలబెట్టుకున్నది
- 'మన కీ బాత్'లో ప్రధాని నరేంద్ర మోదీ



## ఏపీలో ఐదుగురు ఐఏఎస్‌లకు పదోన్నతి

- ప్రభుత్వ కార్యదర్శులుగా నియామకం
- ఏపీలో ఐదుగురు సీనియర్ ఐఏఎస్‌లకు పదోన్నతులు
- 2010 బ్యాచ్ అధికారులకు ప్రభుత్వ కార్యదర్శి హోదా
- కార్మిక శాఖ కమిషనర్‌గా గంధం చంద్రుడుకు కొత్త బాధ్యతలు
- జనవరి 1, 2026 నుంచి అమల్లోకి రానున్న ఉత్తర్వులు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తున్న ఐదుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు పదోన్నతి కల్పించింది. 2010 బ్యాచ్‌కు చెందిన ఈ అధికారులకు ప్రభుత్వ కార్యదర్శి హోదాకు సమానమైన సూపర్ టైమ్ స్కేల్ (పే మ్యాట్రిక్స్ లెవల్-14) ఇస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జీవో జారీ చేశారు. ఈ పదోన్నతులు - మిగతా3లో

## మోదీ పాలనతో ప్రమాదంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం

- సమాజాన్ని ముందుకు నడపడమే కాంగ్రెస్ ఆలోచన.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదు
- మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ తీసుకువచ్చిన సంస్కరణలను తక్కువ చేస్తోంది
- 'కాంగ్రెస్ ఏర్పాటయ్యాక, ద్వేష స్వాతంత్ర్యం కోసం ఆంగ్లేయులతో పోరాటం చేశాం
- స్వతంత్ర పోరాటంలో ఎన్నో త్యాగాలు, మరెన్నో బలిదానాలు జరిగాయి.
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే





## సబ్‌మెరైన్‌లో ప్రయాణించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## ప్రపంచంలో విద్య ఒక్కటే

# అభివృద్ధికి రాజమార్గం

- కీర్తి ప్రతిష్ఠలు తెచ్చేవి విద్య, క్రీడలు మాత్రమేనని వీటిపై యువత ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యం.
- రూ.18 లక్షలు విలువచేసే కంప్యూటర్లు, సైన్సు ల్యాబ్లు, తదితర మౌలిక సదుపాయాలు విద్యార్థులకు అంకితంలి.
- కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ...





**పశ్చిమగోదావరి**

నరసాపురం మండలం పెదమైనవాని లంక గ్రామంలో ఆదివారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంకు వారి సహకారంతో రూ.18 లక్షలు విలువచేసే కంప్యూటర్లు, సైన్సు ల్యాబ్లు, తదితర మౌలిక సదుపాయాలు ప్రారంభించి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విద్యార్థులకు అంకితం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రితో పాటు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.యన్.మాధవ్, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఏపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్థులతో మమేకమై వారితో కొద్దిసేపు కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ముచ్చటించారు. కొన్ని ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు. డిజిటల్ క్లాసులు ద్వారా ప్రపంచలో జరుగుచున్నవాటిని, ఉన్నత విద్యా ప్రమాణాలు చక్కగా - మిగతా3లో


## జనవరి 3న కొండగట్టు అంజన్న ఆలయానికి పవన్ కల్యాణ్

- ఆలయం వద్ద భారీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న పవన్ కల్యాణ్
- దీక్షా విరమణ మండపం, భారీ సత్రాల నిర్మాణాలకు భూమిపూజ చేయనున్న పవన్
- టీటీడీ నిధులు రూ.35.19 కోట్లతో అభివృద్ధి పనులు



**అమరావతి**

తెలంగాణలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరలో సందర్శించనున్నారు. 2026 జనవరి 3వ తేదీ శనివారం ఆయన కొండగట్టును సందర్శించనుండటంతో ఈ పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మికంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ పర్యటన సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాల్లో - మిగతా3లో



## భారత్ దెబ్బకు పాక్ సైనికులు వణకిపోయారు

- అధ్యక్షుడి సంచలన వ్యాఖ్యలు
- ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్‌పై భారత్ దాడులు చేసింది.
- భారత్ దెబ్బకు పాకిస్తాన్ సైన్యం బంకర్లలో దాక్కున్నారు
- ప్రాణాలు కాపాడుకునేందుకు అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లారుద
- నన్ను కూడా బంకర్లలో దాక్కోవాలని సలహా ఇచ్చారు
- కానీ, నేను అలా చేయలేదు అంటూ కామెంట్స్

# జగన్ ఎఫెక్ట్.. ఆసక్తి చూపని ఇన్వెస్టర్లు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల నిర్వహణను పద్ధతిలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ కాలేజీలను ఎవరైనా తీసుకుంటే ఊరుకునేది లేదంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. ఇదే ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. మెడికల్ కాలేజీల టెండర్లకు స్పందన కరువవ్వడం వెనుక ఈ కారణాలు పనిచేసినట్లు కనిపిస్తోంది. ఆదోని, మార్కాపురం, పులివెందుల, మదనపల్లె మెడికల్ కాలేజీల నిర్వహణ కోసం ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆహ్వానించిన టెండర్లకు పారిశ్రామిక వర్గాల నుంచి స్పందన కరువైంది.ప్రభుత్వం రెండు సార్లు గడువు పొడిగించినప్పటికీ, కేవలం ఆదోని మెడికల్ కాలేజీకి మాత్రమే 'కిమ్స్' సంస్థ నుంచి బిడ్ దాఖలైంది. మిగిలిన మూడు కీలకమైన కాలేజీలను చేపట్టేందుకు ఒక్క సంస్థ కూడా ముందుకు రాలేదు. మార్కాపురం, పులివెందుల, మదనపల్లె కాలేజీలను తీసుకునేందుకు ఒక్క సంస్థ కూడా ముందుకు రాకపోవడం గమనార్హం. గత ప్రభుత్వ హయాంలో దాదాపు పూర్తి కావచ్చిన ఈ కాలేజీలను ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడాన్ని ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి.ఈ వ్యవహారంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. "ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడితే చూస్తూ ఊరుకోం. వచ్చే ఎన్నికల్లో మేము అధికారంలోకి రాగానే, ఈ ఒప్పందాలను రద్దు చేయడమే కాకుండా, ఇందులో భాగస్వాములైన వారిని జైలుకు పంపిస్తాం" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ వార్నింగ్ పెట్టుబడిదారుల నిర్ణయాలపై ప్రభావం చూపిందని విశ్లేషకులు భావిస్తున్నారు. సాధారణంగా భారీ ప్రాజెక్టులు చేపట్టే సంస్థలు రాజకీయ స్థిరత్వం కోరుకుంటాయి. ప్రభుత్వం మారిన ప్రతిసారీ ఒప్పందాలు రద్దవుతుంటే, తమ పెట్టుబడులు రిస్క్‌లో పడతాయని కార్పొరేట్ సంస్థలు భయపడటం సహజం.వచ్చే ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారితే ఈ కాలేజీల భవిష్యత్తు




ఏమిటన్న ప్రశ్న ఇన్వెస్టర్లను వేధిస్తోంది. జగన్ నేరుగా జైలుకు పంపుతామని హెచ్చరించడం సంస్థల ప్రతిష్టకు సంబంధించిన విషయం కావడంతో వారు వెనకడుగు వేసి ఉండవచ్చు. లాభాపేక్షతో నడిచే ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ నిబంధనల మధ్య సమన్వయం కుదరకపోవడం కూడా ఒక కారణం కావచ్చు. నిర్వహణ వ్యయం కంటే వచ్చే ఆదాయం తక్కువగా ఉంటుందని వారు భావించి ఉండవచ్చు. పులివెందుల, మార్కాపురం వంటి ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ సేవలకు ఎంతవరకు గిరాకీ ఉంటుందనే కోణంలో కూడా సంస్థలు సర్వే చేసుకుని ఉండవచ్చు. ప్రభుత్వ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడంపై కోర్టుల్లో కేసులు పడే అవకాశం ఉందన్న భయం కూడా బిడ్డర్లను నిరుత్సాహపరిచి ఉండవచ్చు.టెండర్లకు స్పందన లేకపోవడం ప్రస్తుత ప్రభుత్వానికి ఒక రకమైన ఎదురుదెబ్బగానే భావించాలి. ఒకవేళ కేవలం ఒక్క బిడ్ మాత్రమే వస్తే, దాన్ని ఖరారు చేయాలా లేక మళ్లీ టెండర్లు పిలవాలా అనే సందిగ్ధంలో ప్రభుత్వం ఉంది. మరోవైపు, ప్రతిపక్షం దీన్ని తమ విజయంగా అభివర్ణిస్తోంది. ప్రజల ఆస్తులను కాపాడటానికే తాము పోరాడుతున్నామని వైసీపీ చెబుతోంది.ఆంధ్రప్రదేశ్ వైద్య వైద్యరంగంలో చోటుచేసుకున్న ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాలు వ్యాపార నిర్ణయాలను ఏ స్థాయిలో ప్రభావితం చేస్తాయో నిరూపిస్తున్నాయి. జగన్ హెచ్చరికలు కేవలం రాజకీయ ప్రసంగాలు మాత్రమే కాదని, అవి క్షేత్రస్థాయిలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానాన్ని మార్చగలిగాయని ఈ టెండర్ల ఫలితాలు సూచిస్తున్నాయి. రానున్న రోజుల్లో ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకుంటుందా లేదా మరింత పట్టుదలతో ముందుకు వెళ్తుందా అనేది చూడాలి.

# భువనేశ్వరి పొలిటికల్ ఎంట్రీ ఊహాగానాలు

**తిరుపతి :** నారా భువనేశ్వరి. పరిచయం అక్కర్లేని పేరు ఇది. నందమూరి తారక రామారావు కుమార్తెగా, చంద్రబాబు నాయుడు సతీమణిగా సుపరిచితులు ఆమె. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఆమె రాజకీయ పర్యటనలు చేస్తున్నారు. ముఖ్యంగా తన భర్త ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో పర్యటనలు చేస్తుంటారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బిజీగా మారిన నేపథ్యంలో తరచు అక్కడ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటున్నారు భువనేశ్వరి. చాలా ఏళ్లుగా కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. అయితే అక్కడ సొంత నివాసం కూడా లేదని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు చేసేవారు. దానికి చెక్ చెబుతూ కుప్పంలో సొంత ఇంటిని ఏర్పాటు చేసుకున్నారు చంద్రబాబు. భువనేశ్వరి తరచు అక్కడకు వెళ్తూ పార్టీ పరిస్థితిని తెలుసుకుంటూ ఉంటారు. మొన్ననే ఆమె కుప్పం వెళ్లి వచ్చారు. తాజాగా తన తండ్రి సొంత గ్రామం నిమ్మకూరులో పర్యటిస్తున్నారు భువనేశ్వరి. దీంతో ఆమె వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రచారం ప్రారంభం అయింది. అయితే మరోవైపు మంత్రి నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి విషయంలో సైతం ఇటువంటి ప్రచారం వచ్చింది. దానిపై ఆమె క్లారిటీ ఇచ్చారు కూడా.స్వర్గీయ నందమూరి తారక రామారావుసొంత గ్రామం నిమ్మకూరు. కృష్ణాజిల్లాలోని పామర్రు మండలంలో ఉంటుంది ఈ గ్రామం. అయితే తరచూ నందమూరి తారక రామారావు కుటుంబ సభ్యులు ఈ గ్రామాన్ని సందర్శిస్తుంటారు. గతంలో నందమూరి బాలకృష్ణ సైతం ఈ గ్రామాన్ని సందర్శించారు. తాజాగా నారా భువనేశ్వరి ఆ గ్రామాన్ని సందర్శించారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంతో తమకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గ్రామస్తులతో మమేకమయ్యారు. వారితో ముచ్చటించారు. నారా భువనేశ్వరి రాకతో గ్రామంలో సందడి నెలకొంది. అయితే తరచూ ఇలా భువనేశ్వరి పర్యటనలు చేస్తుండడంతో పొలిటికల్ ఎంట్రీ పై



రకరకాల చర్చ నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో చంద్రబాబు అరెస్టయ్యారు. ఆ సమయంలో నారా భువనేశ్వరి ధైర్యంతో ముందుకు సాగారు. చంద్రబాబును 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంచారు. ఆ సమయంలో భువనేశ్వరి రాజమండ్రిలోనే ఉండిపోయారు. తన భర్తను అకారణంగా అరెస్టు చేశారంటూ నాడు భువనేశ్వరి న్యాయం గెలవాలి అంటూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేశారు. అయితే అంతవరకు ఆమె రాజకీయ వేదికలను పంచుకోవడం లేదు. కానీ భర్త ఇబ్బందుల్లో ఉండడంతో ఆమె బయటకు రావడం తప్పలేదు. వాస్తవానికి భువనేశ్వరి మంచి వ్యాపారవేత్త. చంద్రబాబు హెరిటేజ్ సంస్థలను ఏర్పాటు చేసి రాజకీయాల్లోకి వచ్చేసారు. ఆ కంపెనీల బాధ్యతను సుదీర్ఘకాలం చూశారు భువనేశ్వరి. బ్రాహ్మణి రావడంతో పూర్తి బాధ్యతలు ఆమెకు అప్పగించి కేవలం మేనేజింగ్ డైరెక్టర్ హోదాలో మాత్రమే కొనసాగుతున్నారు. అయితే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా ఆయన స్వగ్రామం నిమ్మకూరులో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు భువనేశ్వరి. దీంతో ఆమె కృష్ణా జిల్లా నుంచి పొలిటికల్ ఎంట్రీ ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఆమె రాజకీయాల్లోకి రారు కానీ.. భర్త ప్రాతినిధ్య వహించే కుప్పం నియోజకవర్గ ప్రజలకు మాత్రం నిత్యం అందుబాటులో ఉంటున్నారు.

# రంగా వారసులు.. వేర్వేరు దారులు...

**విజయవాడ :** ప్రముఖుల కుటుంబాలు ఐక్యతగా ఉంటేనే చూడాలని అనిపిస్తుంది. ఎవరికి వారు గా ఉంటే ఆ కుటుంబం ఇతరుల వద్ద చులకన కావడం ఖాయం. రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వారి పిల్లలు వేరువేరుగా ఉంటున్నారు. రాజకీయ శత్రువులుగా మారారు. తెలంగాణ రాజకీయాల్లో కూడా అటువంటి పరిస్థితి. సోదరుడు కేటీఆర్ ను విభేదించి బయటకు వచ్చేసారు కవిత. రాజకీయాల్లో ఎన్ని రకాల పరిణామాలు నడుస్తున్న ఈ తరుణంలో.. వంగవీటి వారసులు కూడా అదే రకమైన తప్పటడుగులు వేస్తున్నారు. ఈరోజు వంగవీటి మోహన్ రంగా వర్ధంతి. కానీ పిల్లలిద్దరూ వేర్వేరు మార్గాల్లో వెళ్తున్నారు. రంగా రాధా మిత్రమండలి ద్వారా ముందుకు సాగుతున్నారు కుమార్తె ఆశా కిరణ్. తెలుగుదేశం పార్టీలో ఉన్న కుమారుడు రాధాకృష్ణ రూట్ మరోలా ఉంది.రంగా రాధా మిత్రమండలి ప్రారంభంలో చాలా యాక్టివ్ గా ఉండేది. మోహన్ రంగా మరణం సమయంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు జరిగేవి. క్రమేపి ఆ యాక్టివిటీస్ తగ్గాయి. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి రంగా పేరు ప్రముఖంగా వినిపించేది. అయితే ఇప్పుడు అదే రంగా రాధా మిత్రమండలిని క్రియాశీలకం చేస్తున్నారు ఆశా కిరణ్.



మరోవైపు తెలుగుదేశం పార్టీలో ఉన్నారు రాధాకృష్ణ. అయితే ఆశాకిరణ్ సైతం త్వరలో పొలిటికల్ ఎంట్రీ ఇస్తారని ప్రచారం నడుస్తోంది. అయితే వీరిద్దరూ తమ రాజకీయ గమ్యాలపై స్పష్టత ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే ఇద్దరి విషయంలో జరుగుతున్న ప్రచారం వేరేలా ఉంది. కొంత కన్ఫ్యూజన్ కూడా కనిపిస్తోంది.వంగవీటి మోహన్ రంగా వారసులుగా.. తమ నిర్ణయాలను అభిమానులతో పంచుకో వడం ఇప్పుడు ముఖ్యం. ఎందుకంటే వేరువేరు రాజకీయ మార్గాల్లో వెళితే ఆ కుటుంబానికే ఇబ్బంది కరం. అనుకున్నది సాధించలేరు కూడా. పైగా కుటుంబంలోనే ఐక్యత లేదు. ఇంకేం చేస్తారులే అని అభిమానులు కూడా విభజనకు గురయ్యే అవకాశముంది. అందుకే వారి రాజకీయ ఆజెండా, వెళ్లే మార్గాల గురించి క్లారిటీ ఇస్తే బాగుంటుంది. పైగా ఇద్దరూ వేరువేరుగా తమ తండ్రి కార్యక్రమాలను నిర్వహించడం అనేది తప్పుడు సంకేతం. ఆదిలోనే అది ఇబ్బందికర పరిస్థితులకు దారి తీసే అవకాశం ఉంది. ఈరోజు రంగా రాధా మిత్రమండలి ఆధ్వర్యంలో విశాఖ రంగా సేన భారీ బహిరంగ సభ జరగనుంది. ఆశా కిరణ్ లీడ్ తీసుకున్నారు. అయితే వంగవీటి రాధాకృష్ణ వేరుగా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం విశేషం. ఇలా ముందుకు సాగితే మాత్రం రంగా వారసులకు లాభం కంటే నష్టమే అధికం.

## ప్రపంచంలో విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం.

-మొదటిపేజీ తరువాయి

తెలుసు కోవచ్చునని, ప్రతి విద్యార్థి హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తీరప్రాంత యువతీ, యువకులు ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించాలని అన్నారు. తీర ప్రాంతానికి ఏమి కావాలన్నా చెయ్యటానికి సిద్ధంగా ఉన్నామని, మీరు బాగా చదవాలి అని అభివృద్ధి, సంక్షేమం మేము చూసుకుంటామని అన్నారు. చదువుతోపాటు క్రీడల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రపంచ స్థాయిలో మన భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేది విద్య, క్రీడలు తోనే సాధ్యమని విద్యార్థులు మంచి ఆలోచనలతో ముందుకు సాగి దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత కూడా యువతదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసి రాజు, డియస్పి డా.జి.శ్రీవేద, యూనియన్ బ్యాంకు యండి ఆశీస్ పాండే, యస్ యల్ బిసి సి.వి.యన్.భాస్కర్, రీజనల్ హెడ్ మన్యం, యస్ యల్ బిసి ఏజియం శ్రీనివాసు, యల్డియం ఏ.నాగేంద్రప్రసాదు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, నరసాపురం టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, జిల్లా బిజెపి అధ్యక్షులు అయినంపూడి శ్రీదేవి, కేంద్రమంత్రి ప్రతినిధి పేరాల మోహన్, బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచి కొల్లాటి కనకదుర్గ, హెచ్ యం యం.డి. ఇబ్రాహీమ్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సి.హెచ్. నరసింహాస్వామి, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, విద్యార్థిని,విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్

-మొదటిపేజీ తరువాయి

ఉంటామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కొనియాడారు. ఏ ప్రభుత్వానికి అయినా అది బెంచ్ మార్క్‌నని సీఎం అభిప్రాయపడ్డారు. అద్భుతమైన ఈ ఆలయం నిర్మాణంలో భాగస్వాములైన అందరినీ అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఇది చారిత్రక ఆలయమని గుర్తు చేశారు. భారత ఆధ్యాత్మిక హబ్‌గా భవిష్యత్‌లో అయోధ్య మారనుందని సీఎం చంద్రబాబు తెలియజేశారు.ల "భవిష్యత్తులో మన సంప్రదాయ విలువలను పెంచుతుంది. ప్రస్తుతం భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. సాంకేతికత, విజ్ఞానం విషయంలో మనల్ని అధిగమించేవారు లేరు. వీటికి సంప్రదాయ విలువలను జోడిస్తే మానవ సమాజానికి ఎంతో మంచిది. ఆధ్యాత్మిక విలువలు పెంచేందుకు అయోధ్య ఆలయం కీలక పాత్ర పోషిస్తుంది." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

"మంచి పాలనను మనం రామరాజ్యంతో పోల్చుతూ ఉంటాం. అద్భుతమైన అయోధ్య ఆలయం నిర్మాణంలో భాగస్వాములైన అందరినీ అభినందిస్తున్నాను. భారత ఆధ్యాత్మిక హబ్‌గా భవిష్యత్‌లో అయోధ్య మారనుంది. ప్రస్తుతం భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. మరో రెండేళ్లలో అయోధ్య రామ మందిరం దేశంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా అవతరిస్తుంది. సాంకేతికత, విజ్ఞానం విషయంలో మనల్ని అధిగమించేవారు లేరు. ఆధ్యాత్మిక విలువలు పెంచేందుకు అయోధ్య ఆలయం కీలక పాత్ర పోషిస్తుంది."

రతన్ టాటాకు చంద్రబాబు నివాళులు

మరోవైపు రతన్ టాటా జయంతి సందర్భంగా ఆయన స్మృతికి సీఎం చంద్రబాబు నివాళు లర్పించారు. రతన్ టాటా దూరదృష్టి గల పారిశ్రామికవేత్త, కరుణతో కూడిన నాయకుడంటూ గుర్తు చేసుకున్నారు. రతన్ టాటా వ్యాపారంలో నాణ్యతను, సేవలో నిబద్ధతను జీవితాంతం ప్రతిబింబించిన మహనీయుడని కొనియడారు. నిజాయితీ, వినయం, సామాజిక బాధ్యతల పట్ల ఆయన చూపిన అంకితభావం తరతరాలకు ప్రేరణగా నిలుస్తాయని స్పష్టం చేశారు.

ప్రధాని మోదీకి కృతజ్ఞతలు : అలాగే నరసాపురం లేస్ క్రాఫ్ట్‌ను గుర్తించినందుకు ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. తరతరాలుగా కుటుంబాలు, సముదాయాలు కాపాడుకుంటూ వచ్చిన సంప్రదాయ కళల్లో నరసాపురం క్రోషే లేస్ ఒక అద్భుతమైన కళారూపమని చంద్రబాబు చెప్పారు. ఈ కళను నిలబెట్టడమే కాకుండా ప్రపంచానికి చాటిచెప్పిన మహిళా కళాకారుల నైపుణ్యం, అంకితభావం అభినందనీయమన్నారు.

మళ్లీ ఈ కళ వికసిస్తూ తగిన గుర్తింపు పొందడం హర్షణీయమని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ కళకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందించి, కళాకారులను శక్తివంతం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. లేస్ క్రాఫ్ట్ అద్భుత కళారూపం లక్ష మంది మహిళలకు జీవనాధారంగా నిలుస్తోంది మంత్రి లోకేశ్ అన్నారు. నరసాపురం లేస్ క్రాఫ్ట్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది ఆయన పేర్కొన్నారు.

## ఏపీలో ఐదుగురు ఐఏఎస్‌లకు పదోన్నతి..


-మొదటిపేజీ తరువాయి

2026 జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పదోన్నతి పొందిన వారిలో చదలవాడ నాగరాణి, డాక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఆమ్రపాలి కాట, జె. నివాస్, గంధం చంద్రుడు ఉన్నారు. పరిపాలనలో భాగంగా చేపట్టే సాధారణ ప్రక్రియలోనే ఈ పదోన్నతులు కల్పించినట్లు ప్రభుత్వం పేర్కొంది. పదోన్నతి పొందినప్పటికీ కొందరు అధికారులు తమ పాత పోస్టుల్లోనే కొనసాగనున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా చదలవాడ నాగరాణి, ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ వీసీ, ఎండీగా ఆమ్రపాలి కాట తమ ప్రస్తుత బాధ్యతల్లోనే కొనసాగుతారు. డాక్టర్ నారాయణ భరత్ గుప్తా పదవిని కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్‌గా పునర్వ్యవస్థీకరించారు. గంధం చంద్రుడుకు కార్మిక శాఖ కమిషనర్‌గా ప్రభుత్వం కొత్త బాధ్యతలు అప్పగించింది. ఇప్పటివరకు ఆ పోస్టులో పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎం.వి. శేషగిరి బాబు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. జె. నివాస్‌కు సూపర్ టైమ్ స్కేల్ పదోన్నతి కల్పించగా, ఆయనకు కేటాయించే పోస్టింగ్‌పై త్వరలో ఉత్తర్వులు వెలువడనున్నాయి. అవసరమైన చోట పోస్టుల అప్‌గ్రేడేషన్, కేడర్ సమానత్వం కోసం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తామని సీఎస్ విజయానంద్ తెలిపారు.

## జనవరి 3న కొండగట్టు అంజన్న ఆలయానికి పవన్ కల్యాణ్

-మొదటిపేజీ తరువాయి

పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు ఆధ్వర్యంలో కొండగట్టు అంజన్న భక్తుల సౌకర్యార్థం చేపట్టనున్న భారీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. ప్రధానంగా హనుమాన్ దీక్షలు చేపట్టే వేలాది మంది భక్తులకు



ఉపయోగపడే విధంగా దీక్షా విరమణ మండపం, ఆధునిక వసతులతో కూడిన సత్రం నిర్మాణానికి పవన్ కల్యాణ్ భూమిపూజ చేయనున్నారు. ఈ అభివృద్ధి పనులను టీటీడీ బోర్డు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. సుమారు రూ.35.19 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులు అమలు చేయనున్నారు. ఇందులో భాగంగా ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షా విరమణ చేసేలా విశాలమైన మండపాన్ని నిర్మించనున్నారు. అలాగే, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం 96 గదులతో కూడిన భారీ సత్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్మాణాలు కొండగట్టు ఆలయ చరిత్రలో భక్తుల సౌకర్యాల పరంగా కీలక మైలురాయిగా నిలవనున్నాయి. పవన్ కల్యాణ్ తన రాజకీయ ప్రస్థానంలో కీలక నిర్ణయాల ముందు కొండగట్టు అంజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గతంలో కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సమయంలో పవన్ కల్యాణ్ కు భక్తులు సమస్యలు విన్నవించారు. ఆ నేపథ్యంలో టీటీడీ నిధుల ద్వారా ఇక్కడ సౌకర్యాల ఏర్పాటునకు హామీ ఇచ్చారు. టీటీడీ ద్వారా పవన్ నిధులు మంజూరు చేయించారు. ఇప్పుడు ఏపీ ఉపముఖ్యమంత్రి హోదాలో, టీటీడీ భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమానికి ఆయన హాజరవడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. పవన్ కల్యాణ్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు, జనసేన కార్యకర్తలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో జగిత్యాల జిల్లా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లకు సిద్ధమవుతున్నారు.

# సిఐటియూ 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి.








**అనంతసాగరం డిసెంబర్ 28,ప్రజా జ్యోతి న్యూస్:** సిఐటియూ 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం సీఐటీయూ అనంతసాగరం మండల కమిటి ఆధ్వర్యంలో బద్వేల్ టర్నింగ్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని, జనవరి 4వ తేదీ జరిగే మహా కార్మిక ప్రదర్శన మరియు బహిరంగ సభలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ మహాసభలు' 'ఐక్య పోరాటం" అని నినాదంతో దేశంలోని అన్ని సమరశీల పోరాటాల్లో సిఐటియూ అగ్రభాగాన ఉందని అన్నారు, ఎమర్జెన్సీ కాలంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలకు ఎదిరించి నిలబడిన ఏకైక కార్మిక సంఘం సీఐటీయూ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు వేము పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జక్రయ్య,సీఐటీయూ అనంతసాగరం మండల అధ్యక్షులు మీరా మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు..

## ముక్కోటి ఏకాదశి తెప్పోత్సవ మహోత్సవానికి సిద్ధమైన శ్రీరామగిరి!...





### శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు..

### తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్..

**వి.ఆర్.పురం,డిసెంబర్28(ప్రజా జ్యోతి)**ముక్కోటి ఏకాదశి పర్వదిన పవిత్రతను,తెప్పోత్సవ కార్యక్రమాన్ని,అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు,అన్నీఏర్పాట్లు చేస్తున్నామని,శ్రీసీతారాముల దర్శనంచేసుకొని,పవిత్రమైన తెప్పోత్సవ కార్యక్రమాన్ని తిలకించి శ్రీ సీతారాముల కృపకు పాత్రులు కావాలని,శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,అధికార తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,భక్తులను కోరారు.ఆదివారం శ్రీరామగిరి కొండపై దేవాలయ ప్రాంగణం పరిశీలించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,వరరామచంద్రాపురం,మండల శ్రీరామగిరి గ్రామంలో కొండపై కొలువైన శ్రీస్వయంభు శ్రీ సీతారాముల స్వామిదేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను భక్తితో వైభవంగా నిర్వహించ నున్నట్లు,పవిత్ర శబరి,గోదావరి, సంఘమంలో(బోట్ పై)లాంచీపై తెప్పోత్సవ కార్యక్రమం దేదీవ్యమానంగా నిర్వహించ నున్నట్లు, వివరించారు



.శ్రీసీతారాముల కరుణ,అభయ హస్తాన్ని అచంచలంగా విశ్వసిస్తూ భక్తుల హృదయాల్లో విశేష స్థానం సంపాదించిన ఈఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని అత్యంత ఘనంగా నిర్వహిం చేందుకు అన్నిఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు వెల్లడించారు.ఈ నెల 29వ తేది పవిత్రమైన వైకుంఠ ఏకాదశి భక్తులు స్వామివారి దివ్యమైన కృపను పొందాలని వారు సూచించారు.30తేదీ ఉత్తర ద్వార దర్శనం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆపవిత్ర ద్వారం గుండా దర్శనం చేసుకునే ప్రతి భక్తుడి మనసులోని కోరికలు నెరవేరుతాయని, స్వయంభూ శ్రీ సీతారాముల స్వామివారి ఆశీస్సులు వారి జీవితాలకు వెలుగులు నింపుతాయని భక్తుల గాఢ విశ్వాసంగా వారు పేర్కొన్నారు.ఈసందర్భంగా ప్రత్యేక పూజలు ,అభిషేకాలు,అలంకార సేవలతో స్వామివారి సన్నిధి ఆధ్యాత్మిక కాంతితో పరవశించనుంది.ఈపవిత్ర ఘడియల్లో భక్తులు కుటుంబ సమేతంగా అధికసంఖ్యలోపాల్గొని స్వామివారి అపార కృపకు పాత్రులు కావాలని వారు హృదయపూర్వకంగా!భక్తులకు పిలుపునిచ్చాయి.అదేవిధంగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాల కోసం దాతలు తమవంతు సహాయ సహకారాలు అందించాలని అర్చక స్వాములు పురుషోత్తమాచార్యులు విజ్ఞప్తి చేశారు.ఈ పరిశీలించివారిలో మాజీ జడ్పీ. టి.సి.ముత్యాల రామారావు, జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ముత్యాల రాంబాబు,ఉప సర్పంచ్ దుర్గారావు, బి.సి.సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దార్థ,ప్రధాన కార్యదర్శి పాయం రామారావు,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్యప్రకాష్ రావు,ఎస్.టి సెల్ నాయకులు సవలం రాజేంద్రప్రసాద్,కోట్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


## క్రికెట్ లో అక్కా చెల్లెళ్ళు- అదుర్స్



**ఆళ్లగడ్డ డిసెంబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ క్రీడా చరిత్రలో మొట్ట మొదటిసారిగా క్రికెట్ ఆటలో కర్నూలు జిల్లా జట్టుకు మన ఆళ్లగడ్డ నుండి ఇద్దరు అక్క చెల్లెలు రిశ్వ హర్షిని ,, ( వికెట్ కీపర్ ) మధు వర్షిని ( మీడియం పేస్ బౌలింగ్) రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో ఆడటం జిల్లా స్థాయిలో ఆళ్లగడ్డకు ఒక ప్రత్యేక స్థానాన్ని నిలిపారు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో , నాగేశ్వరరావు తల్లి 3 సంవత్సరాల నుండి శ్రీ సోమల రమణారెడ్డి ఆర్ ఆర్ అకాడమీలో కోచ్ డి పి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో క్రికెట్ తో పాటు హ్యాండ్ బాల్ ఫుట్బాల్ ఆటలలో శిక్షణ తీసుకుంటూ , డిసెంబర్ 1 2 తేదీలో పిడుగురాళ్లలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలలో కూడా నంద్యాల జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు . డిసెంబర్ 21 22 23 తేదీలలో విజయవాడలో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ - 17 - క్రికెట్ కర్నూలు జట్టులో ఆడడం జరిగినది. కర్నూలు జిల్లా జట్టు మూడవ స్థానం నిలవడం జరిగినది ఇద్దరు అక్క చెల్లెల్లు ఆటల్లోనే కాకుండా చదువులో కూడా ముందున్నారు. ఆర్ ఆర్ అకాడమీ నిర్వాహకులు శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ వి ఎన్ హరి ప్రసాద్ రెడ్డి ఆళ్లగడ్డలో క్రీడల అభివృద్ధి కొరకు గతంలో శ్రీ సోముల రమణారెడ్డి చేసిన సేవలు అనిర్వచనం అన్న ఆశయ సాధన కోసమై ఆళ్లగడ్డలో క్రీడల అభివృద్ధి చేయూత అందిస్తూ భవిష్యత్తులో ఇంకా మంచి ప్రణాళికలతో క్రీడల అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తామన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గంగుల వివాహానికి హాజరైన ప్రముఖులు.





**శిరివెళ్ళ డిసెంబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల కేంద్రంలోని డేగల పేటలో ఆదివారం జరిగిన వివాహ వేడుకలకు అల్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే తో పాటు పలువురు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్టేట్ హిస్టరీ అకాడమీ మాజీ డైరెక్టర్ డి. నూర్ హఫీజ్ వివాహానికి హాజరైన అతిథులకు ఘన స్వాగతం పలికారు. రకరకాల రుచికరమైన వంటలతో అతిథులకు ఆతిథ్యం కల్పించారు. వివాహ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ ముజఫర్, హుస్సేన్. ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం, దొర్నిపాటి జిక్రియ, సర్పంచ్ లక్కాకుల చంద్ర, వీరారెడ్డి పల్లె సర్పంచ్ మందాలశివారెడ్డి, దాదిరెడ్డి తిమ్మరాయుడు, ఉపసర్పంచ్ బసాపురం ఇంతియాజ్, దొర్నిపాటి ఇజాజ్, దొర్నిపాటి రఫీ, బీసీ నేత పసుల ప్రతాప్, వీరభద్రుడు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ నాయక్ జాఫర్ హుస్సేన్, ప్రముఖ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ జై నాగేశ్వరరావు మరణం సిఐటియు కు తీరని లోటు

### సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర





**పత్తికొండ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జై. నాగేశ్వరరావు, మరణం సీఐటీయు కి తీరని లోటని పత్తికొండ సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గరలో ఉన్న సిఐటియు కార్యాలయం నందు అనారోగ్యంతో మరణించిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జై, నాగేశ్వరరావు, చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జై. నాగేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ నాయకునిగా, డివైఎఫ్ఐ నాయకులుగా, సిఐటియు నాయకులుగా, సిపిఎం పార్టీలో విశిష్ట సేవలు అందించారని కార్మిక వర్గంపై ఆయనకు ఎనలేని ప్రేమని ఆయన లెక్చరర్ గా పనిచేస్తూ సిపిఎం పార్టీకి ఆకర్షితుడై పూర్తిస్థాయి సిపిఎం పార్టీ కార్యకర్తగా తన ఉద్యోగాన్ని వదిలి పార్టీకి అంకితమై సేవలందించిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పెద్ద కాశన్న, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రామాంజనేయులు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు దూదేకుండ కోడం దుగ్గెన్న, ఉపాధ్యక్షులు డి. అల్లిపిర, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు చంద్ర, చిన్న హుస్సేన్, మద్దికేర మండలం సిఐటియు నాయకులు బురుజుల రాముడు, బజారు హమాలి యూనియన్ కార్మికులు ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో 2025 అన్నదాతలకు చీకటి సంవత్సరం

### సాగు సంక్షోభంపై రైతు విభాగం గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు బాబు రావు ధ్వజం



**గుంతకల్లు డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ శాసన సభ్యులు వై.వెంకట రామిరెడ్డి ఆదేశాలు మేరకు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూకూటమి ప్రభుత్వం 2025 సంవత్సం సాగు రంగాన్ని, రైతులను సంక్షోభలోకి నేటిందని,ఈ సంవత్సర రైతుల పాలిట చీకటి సంవత్స రగా మారింది అన్నారు. రైతు లకు మద్దతు కరువు,వరి, మిర్చి,ఉల్లి, టామెటా వంటి పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు రాష్ట్ర వ్యాప్తంగా అక్షరాలా రూ.25 వేల కొట్లా మేర సంపద కొలపైనారు అన్నారు. రాష్ట్రం లో రైతులకు యూరియా కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారు అన్నారు.మా నాయకు డు వైస్. జగన్మోహన్ రెడ్డి హయాంలో రైతులకు రైతు భరోసా,ఉచిత పంట భీమా, సున్నా వడ్డీ రుణాలను కల్పిం చి ఘనత మా ప్రభుత్వనిది అయితే, వాటిని మంగళం పడిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుంది అన్నారు. రైతు లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ను కూటమి ప్రభుత్వం విస్మరించి%శీ%ది అన్నారు. రైతుల అన్నదాత సుఖీభవ పథకం హామీని తుంగలో తొక్కరు అన్నారు.అదేవిదంగా అన%శీ%తపురం జిల్లాలో రైతులకు పంటలు పండక, గిట్టుబాటు ధరలు లేక వలసలు వెళ్ళుతున్నారు అన్నారు. అనంతపురం జిల్లా లో ఉన్న కరువు మండలలుగా గుర్తించటంలో కూటమి ప్రభు త్వం విఫలం చెందినదని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వైస్.జగన్ తీసుకొచ్చిన గాంధీ కలగన్నా గ్రామస్వరాజ్యం రైతు భరోసా కేంద్రాలు,రేబికె, సచివాలయం వ్యవస్థను కూటమి ప్రభుత్వం పూర్తిగా నీరు గరుస్తుంది అన్నారు. రాబోయే 2026 సంవత్సరాల నుండి అయిన కూటమి ప్రభుత్వం నాయకులు రైతు లకు అందసిన పథకాలను అందించాలని, ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ లేని పక్షం లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఉద్యమాలు చేస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు.

## తురకపల్లి,పామిడి వంతెన పనులను పరిశీలించిన డి.ఆర్.ఎం. చంద్రశేఖర్ గుప్తా



**గుంతకల్లు డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు, గుత్తి -కల్లూరు సెక్షన్‌లోని కిమీ 151/26%-%34 వద్ద తురకపల్లి మరియు పామిడి మధ్య ఉన్న వంతెన నెం. 25పై పాత స్టీల్ గిర్డర్ ను పీఎస్సీ స్లాబ్‌తో భర్తీ చేసే కొనసాగు తున్న పనుల ను గుంతకల్లు రైల్వే డివిజనల్ మేనేజర్ (డిఆర్ఎం) చంద్ర శేఖర్ గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, పనుల నాణ్యత మరియు స్థలంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లను ఆయన సమీక్షించా రు.సందర్శనలో డీఆర్ఎం, పీఎస్సీ స్లాబ్ భర్తీ పనులలో ఆమోదించిన డ్రాయింగులు, కోడల్ నిబంధనలు మరియు రైల్వే బోర్డు మార్గదర్శ కాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే పనులు పూర్తయ్యాక రైళ్ల సురక్షిత నిర్వహణకు ట్రాక్ జియోమెట్రీ, డ్రైనేజీ మరియు రక్షణాత్మక పనులపై కఠిన పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ మరియు అనుబంధ విభాగాల కృషిని డీఆర్ఎం అభినందిస్తూ, భద్రత మరియు నాణ్యత ప్రమాణాల కు ఏమాత్రం భంగం కలగకుం డా, మంజూరైన ట్రాఫిక్ బ్లాక్స్ లో మిగిలిన పనులను సమయానికి పూర్తి చేయాలని సూచించారు.

## ఘనజీవామృతం తయారీపై కృష్ణయ్య జీవామృతం కేంద్రంలో శిక్షణ-అవగాహన కార్యక్రమం



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 28:** చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని కృష్ణయ్య జీవామృతం కేంద్రంలో ఘనజీవామృతం తయారీపై రైతులకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిపుణులు సేంద్రియ వ్యవసాయ ప్రాధాన్యత, రసాయన ఎరువుల వల్ల కలిగే దుష్ప్రభావాలు, నేల సారాన్ని పెంపొందించడంలో ఘనజీవామృతం పాత్ర వంటి అంశాలపై రైతులకు విపులంగా వివరించారు. ఘనజీవామృతం తయారీకి అవసరమైన పదార్థాలు, తయారీ విధానం, వినియోగ పద్ధతులు మరియు వివిధ పంటలపై కలిగే ప్రయోజనాలను ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. తక్కువ ఖర్చుతో స్వయంగా ఘనజీవామృతం తయారు చేసుకుని పంట దిగుబడులు పెంచుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక రైతులు, సేంద్రియ వ్యవసాయ అభిమాన్నిలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి శిక్షణ%-%అవగాహన కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని రైతులు నిర్వాహకులను కోరారు

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు బాపట్లలో ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే



**బాపట్ల డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** వ్యక్తిగత పర్యటన నిమిత్తం నేడు బాపట్లకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఘనంగా స్వాగతం పలికారు. బాపట్లకు చేరుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్ ని ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్ కి సంప్రదాయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ భేటీ సందర్భంగా బాపట్ల నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి అంశాలు, ప్రజల సంక్షేమం, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల వంటి పలు అంశాలపై స్వల్పంగా చర్చ జరిగినట్లు సమాచారం. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములుగా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని గవర్నర్ ఈ సందర్భంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. గవర్నర్ పర్యటన బాపట్ల జిల్లాకు గౌరవంగా భావిస్తున్నామని, జిల్లావాసులకు ఇది గర్వకారణమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థల పాత్ర అత్యంత కీలకమని, గవర్నర్ సందర్శన ప్రజలకు మరింత ప్రేరణనిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. గవర్నర్ పర్యటన ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగింది.

## ఈనెల 30న వైకుంఠ ఏకాదశి వేడుకలు.







**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 28 :** రుద్రవరం మండలంలోని కొండమాయపల్లి పొలిమేరలో వెలసిన శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వారు మాట్లాడుతూ 30వ తేదీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ,కళ్యాణోత్సవం, నిర్వహిస్తున్నామన్నారు. 29వ తేదీ సోమవారం రాత్రి 12 గంటలకు స్వామికి ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు ప్రత్యేక అలంకరణ ఉత్తర ద్వారం నుంచి ప్రత్యేక పూజ అనంతరం దర్శనము ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 10 గంటలకు కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం వ్యాఖ్యాత శ్రీమన్ దివి హైగ్రీవాచార్యులు వారిచే వెంకటేశ్వర స్వామి క్షేత్ర వైభవం ప్రవచనములు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 1 గంటకు కోలాట కార్యక్రమం ఉంటుందన్నారు. ఉదయం భక్తులకు అల్పాహారము మధ్యాహ్నము భోజన వసతులు కల్పించడం జరిగిందన్నారు. కావున భక్తులు వైకుంఠ ఏకాదశి పూజలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# ఉద్యమకారులపై పీడీ యాక్ట్ ప్రయోగం దుర్మార్గం

### సీకే దిన్నె మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేసిన ఏపీ రైతు సంఘం కడప జిల్లా నాయకులు



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 28 :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా పోరాడుతున్న ఉద్యమ కారులపై పీడీ యాక్ట్ ప్రయోగించడం దుర్మార్గకరమని ఏపీ రైతు సంఘం కడప జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం సీకే దిన్నె మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బి. దస్తగిరి రెడ్డి మాట్లాడారు. అనకాపల్లి జిల్లా రైతు సంఘం కార్యదర్శి అప్పలరాజుపై అక్రమంగా బనాయించిన పీడీ యాక్ట్ కేసును వెంటనే ఉపసంహరించి ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రయోజనాలు, భూములు కోల్పోతున్న పేదలు, అసైన్డ్ భూములు సాగు చేస్తున్న దళితులు%-%గిరిజనులు, ఉపాధి కోల్పోయే వ్యవసాయ కార్మికులు, మత్స్యకారుల హక్కుల కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతున్న వారిని భయపెట్టేందుకే ఈ కేసు నమోదు చేశారని ఆరోపించారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అప్పలరాజు ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తూ బాధితుల పక్షాన నిలబడ్డారని తెలిపారు. కార్పొరేట్ల లాభాల కోసం పర్యావరణాన్ని నష్టపరిచే చర్యలను ప్రశ్నించినందుకే ఇలాంటి నిరంకుశ చర్యలు తీసుకుంటున్నారని విమర్శించారు. ఇటీవల భూసేకరణకు అడ్డుపడేవారిపై పీడీ యాక్ట్ ప్రయోగించాలని ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలోనే కేసు నమోదు చేయడం అసమంజసమని అన్నారు. పీడీ యాక్ట్ ప్రయోగంపై సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం గౌరవించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే పీడీ యాక్ట్ కేసును ఉపసంహరించి అప్పలరాజును విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసనలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, మండల నాయకులు చిన్న సిద్ధయ్య, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నడిగడ్డ అగ్రహారానికి 60 లక్షలతో సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఆనం.



**ఆత్మకూరు ఆర్ సి ఇంచార్జ్, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి న్యూస్:** విరువూరు – చేజర్ల రోడ్ నుండి నడిగడ్డ అగ్రహారం వరకు సుమారు 60 లక్షలు రూపాయలతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు నిర్మాణానికి ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ పావని, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో పి.జి.ఆర్.ఎస్



**బాపట్ల డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం నేడు జిల్లా కలెక్టరేట్‌లో జరగనుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు గత పి.జి.ఆర్.ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించనున్నారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్లు, మండల తహశీల్దార్ కార్యాలయాల్లోనూ పి.జి.ఆర్.ఎస్ నిర్వహించబడుతుందని, సంబంధిత తహశీల్దార్లు, ఎంపీడీవోలు ప్రజల వినతులు స్వీకరిస్తారని తెలిపారు. ఇప్పటికే ఇచ్చిన ఫిర్యాదుల స్థితిగతులను 1100 నంబర్ ద్వారా లేదా మీకోసం ఏపీ గవర్నమెంట్ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. పి.జి.ఆర్.ఎస్‌కు అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.

## వి.ఆర్.పురం మండల ఐ.టి.డి.పి,కన్వీనర్‌గా సవలం రాజేంద్రప్రసాద్!.. ఏకగ్రీవ ఎన్నిక!..




**వి.ఆర్.పురం,డిసెంబర్28(ప్రజాజ్యోతి)** తెలుగుదేశంపార్టీ మండలంలో బలోపేతం దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయని,అందులో భాగంగానే!మండలతెలుగుదేశం పార్టీ ఐ.టి.డి.పి,కన్వీనర్‌గా సవలం రాజేంద్రప్రసాద్,ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.పార్టీబలోపేతం, యువత భాగస్వామ్యాన్ని పెంచడం, డిజిటల్ వేదికల ద్వారా ప్రభుత్వసంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను పార్టీ అధిష్టానం ఆయనకు అప్పగించింది.ఈ సందర్భంగామండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, మాట్లాడుతూ,పార్టీ కార్యక్రమాలు ,ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను సోషల్ మీడియా,డిజిటల్ మాధ్యమాల ద్వారా సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే సామర్థ్యం సవలం రాజేంద్రప్రసాద్,కు ఉందని ప్రశంసించారు. పార్టీసిదా ంతాలు, నాయకత్వ నిర్ణయాలను గ్రామస్థాయివరకు విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసంవ్యక్తంచేశారు.ఈ సందర్భంగాసవలం రాజేంద్రప్రసాద్, మాట్లాడుతూ ,తనపై విశ్వాసం, ఉంచి ఈబాధ్యత అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. వరరామచంద్రాపురం మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి,యువతను పార్టీ కార్యక్ర మాల్లో చురుకుగా భాగస్వాములను చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.పార్టీ నిర్మాణం కోస ం,అచంచలమైన విశ్వాసం,ప్రతిభాభావంతో, అంకితభావంతో,ఐక్యమత్యంతో పని చేస్తాన ని,స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు,తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి పాయం రామారావు,బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్యప్రకాశ్ రావు, మాజీ జడ్పీ.టీ.సీ,ముత్యాల రామారావు, సత్యనా రాయణ,కోట్ల శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ కోడిసెల దుర్గారావు, తదితరులు పాల్గొని.శుభాకాంక్షలుతెలియజేశారు.

# హరిలో రంగ హరి!.

# హరి నామస్మరణతో ఆకలి దప్పికలు ఉండవు!







**వి.ఆర్.పురం,డిసెంబర్28(ప్రజాజ్యోతి)** హరిదాసులను సాక్షాత్తు శ్రీమహావిష్ణువురూపంగా భావిస్తూ ఉంటారు. అందుకే వీరి రాకకోసం ఎదురుచూసే భక్తులు అనేకం. వైకుంఠం నుండి సాక్షాత్తు శ్రీ మహావిష్ణు వస్తున్నట్లుగా భావించి ప్రజలు స్వాగతిస్తారు. తలమీద అక్షయపాత్రచేతిలో చిడతలుతో హరిలో రంగా హరి. అంటూహరిదాసులు వేకువజామునే హరినామ సంకీర్తనలతో ఇంటింటికి తిరుగుతూ ఉంటారు. ధనుర్మాసం మొదలు సంక్రాంతివరకు హరిదాసులుహరి నామస్మరణతో నెలరోజులపాటు పండుగ వాతావరణం, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. హరిదాసులు కొందరుకాలినడకన మరికొందరు వాహనాలపై తిరుగుతూ హైందవ సంప్రదాయానికి నిదర్శనంగా! హరినామ సంకీర్తనలతో చాటి చెబుతున్నారు. హరిదాసుల వేషధారణ ఏంటి? హరిదాసులు పట్టుపంచ,పట్టుకండువా నడుముకు కట్టుకొని,మెడలో పూలహారం,తిరునామాలుధరించి నెత్తిపైఅక్షయపాత్ర, ఒక చేతిలో చిడతలు,మరోచేతిలో! నారదని తుంబురా లాంటివీణ,కాళ్లకు గజ్జలు ఇలాఅన్ని కలయికతో సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా ఉంటారు. గ్రామాలలో వీధి,వీధిన, తిరుగుతూ హరినా మస్మరణ చేస్తూ ఉంటారు. హరిదాసులురూపం ,శ్రీమన్నారా యణడు స్వరూపంమని,ప్రజలవిశ్వాసం. అందుకే చిన్న,పెద్ద అనేతేడా లేకుండా అందరూ ఇళ్లకు వెళ్తాడు. ఏదోఒకటి హరిదాసులకు ఇస్తే! మహాపుణ్యం దక్కుతుందని ప్రజల విశ్వాసం. నిజానికి నారదుని వారసత్వమని,అదేవిధంగా వీరినుంచే వీణసంగీతం పుట్టిందని హరిదాసుల విశ్వాసం. హరిదాసుల జనాభా తక్కువ ఉన్నప్పటికీ సంప్రదాయానికి, సంస్కృతికి నిలువెత్తు నిదర్శనంగా! నిలుస్తారు. సాదాసీదా జీవనాన్ని గడుపుతారు. వీరు వైష్ణవ సాంప్రదాయాన్ని పాటిస్తూ ఉంటారు. ప్రస్తుత సమాజంలో గుర్తింపు లేదని,సమాజంలో చిన్నచూపు చూస్తారని,వైష్ణవ సంప్రదాయాన్ని పూర్వకాలంలో దాసులకు ఎంతోఆదరణ ఉండేదని,వీధి,వీధిన,వారికోసం ఆనాడు ఎదురు చూసేవారని కళ అంతరించి పోతుందని,సంక్రాంతి 15రోజుల ముందుగానే హరి దాసుల కీర్తనలు,గంగిరెడ్ల ఆటలు అద్భుతంగా ఉండేవని నాటి రోజులే వేరని 60 ఏళ్ళ పై బడినవారు మాట్లాడుకోవడం విశేషం!...

# ఉపాధ్యాయులేమైనా యంత్రాలా !

## -కమిషనర్ వైఖరిలో మార్పు రాకపోతే పోరాటం తప్పదు.

## -యుటిఎఫ్ జిల్లా శాఖ హెచ్చరిక.

**బద్వేల్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్) :** రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ ఉపాధ్యాయులను యంత్రాలుగా భావిస్తూ, నిరంతరం బోధనేతర కార్యక్రమాలతో విద్యా బోధనకు దూరం చేస్తూ వేధింపులకు గురిచేయడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కడప యుటిఎఫ్ భవన్ నందు జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యాశక్తి పేరుతో వందరోజుల ప్రణాళిక రూపొందించి, పండుగలు మరియు సెలవు దినాలలో పనిచేయమనడం, పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు పరీక్ష నిర్వహించి, అదే రోజు సాయంత్రానికల్లా మార్కులు ఆన్లైన్లో నమోదు చేయాలని ఒత్తిడి చేయడం సరైనది కాదన్నారు. విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను వేధించడమే పనిగా పెట్టుకుని వెబెక్స్ మీటింగ్ ల ద్వారా ఎంఈఓలు, డివైఇఓ లు, డిఈఓ లపై ఒత్తిడి తెచ్చి తీవ్ర పదజాలంతో దుర్భాషలాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముస్తాబు కార్యక్రమం పేరుతో ఉపాధ్యాయులపై మరింత ఒత్తిడి పెంచుతూ వేధింపులకు గురిచేయటం తగదన్నారు. విద్యార్థులను పాఠశాలకు సిద్ధపరిచి పంపే బాధ్యతల నుండి తల్లిదండ్రులను మినహాయించి, ఉపాధ్యాయులకు ఆ బాధ్యత అప్పజెప్పడమేంటని వారు ప్రశ్నించారు. పాఠశాలకు విద్యార్థులకు సంబంధించిన బోధనను మినహాయించి మిగిలిన అన్ని పనులు ఉపాధ్యాయులే చేయాలనడం, తల్లిదండ్రుల కనీస బాధ్యతలను ఉపాధ్యాయులే నిర్వర్తించాలని కమిషనర్ ఉత్తర్వులు ఇవ్వడం సబబు కాదన్నారు.



ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉపాధ్యాయులకు తగినంత సమయం కేటాయించి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించే ప్రణాళిక రూపొందించాలి కానీ ముస్తాబు, బోధనేతర పనుల ద్వారా ఉపాధ్యాయుల బోధన సమయాన్ని హరించే విధంగా ప్రణాళికలు రూపొందించడం వెనుక ప్రభుత్వ విద్యా రంగాన్ని పతనావస్థకు తీసుకు వెళ్లే ఆలోచన ఉన్నట్లు భావించవలసి వస్తుందని తెలిపారు. ఉపాధ్యాయుల పట్ల, విద్యా శాఖలో పనిచేస్తున్న అధికారుల పట్ల మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ను తలదన్నేలా ప్రస్తుత కమిషనర్ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. విద్యాశాఖ కమిషనర్ దుందుడుకు వైఖరి పట్ల మంత్రి నారా లోకేష్ మరియు ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని, లేకపోతే భవిష్యత్తులో గత ప్రభుత్వానికి జరిగిన నష్టమే ఈ ప్రభుత్వానికి తప్పక జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించి విద్యారంగంలో జరుగుతున్న పరిణామాలపై చర్చించాలని కోరారు. విద్యా శాఖ కమిషనర్ వైఖరిలో మార్పు రాకపోతే భవిష్యత్తులో యుటిఎఫ్ పోరాటాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, వివిధ విభాగాల కన్వీనర్లు పాల్గొన్నారు.

# సంగమేశ్వర ఆలయంలోమంత్రి ఆనం ప్రత్యేక పూజలు.





**ఆత్మకూరు ఆర్ సి ఇంచార్జ్, డిసెంబర్ 28,ప్రజా జ్యోతి న్యూస్:** సంగంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సంగమేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్యతో కలిసి సందర్శించారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి అర్చకులు ఆలయ మర్యాదలతో, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి.. తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మంత్రి ఆలయం పరిసరాల్లో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బొల్లినేని వెంకమ్మ జ్ఞాపకార్థంగా 2 లక్షల వ్యయంతో నిర్మించిన మంచినీటి ప్లాంట్‌ను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. స్థానిక భక్తులకు, యాత్రికులకు తాగునీటి సౌకర్యం కల్పించడానికి ఈ ప్లాంట్ ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి,అర్చకులు, ఆర్డీఓ పావని, సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ కేశవ చౌదరి ,డీఎస్పీ వేణుగోపాల్ ,గిరినాయుడు,రవీంద్రారెడ్డి,టీడీపీ నాయకులు, సీఐ శ్రీనివాసులు రెడ్డి,తహసీల్దార్ సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పొందూరు ఖాదీకి ఎల్లవేళలా తన సహకారం అందిస్తా

- భౌగోళిక గుర్తింపుతో దేశవ్యాప్త ఖ్యాతి
- కార్మికుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తా
- కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
- జి. ఐ ట్యాగ్ లభించడంతో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎ .ఎఫ్. కె . కె సంఘ అధ్యక్ష , కార్యదర్శులు
- జి . ఐ ట్యాగ్ గుర్తింపు పై ప్రత్యేక కృత్ఞతలు
- శాశ్వత భవనం పునర్నిర్మాణానికి వినతి





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరులోని ఆంధ్ర సన్నఖాదీ కార్మికాభివృద్ధి సంస్థ ప్రగతికి, పురోగతికి తన సహకారం ఎల్లవేళలా కొనసాగుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హామీ నిచ్చారు.ఆదివారం శ్రీకాకుళంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పొందూరు ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం ( ఏ.ఎఫ్.కె.కె ) ఖాదీ సంస్థ పాలకవర్గ ప్రతినిధులు కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

**భౌగోళిక గుర్తింపు పై ప్రత్యేక కృత్ఞతలు :** ఖాదీ సంస్థకు భౌగోళిక గుర్తింపు (జి. ఐ) సాధించినందుకు ఏ.ఎఫ్. కె. కె సంఘం అధ్యక్షులు గుంటుకు కామేశ్వర ప్రసాద్, కార్యదర్శి దండా వెంకట రమణ ఆయనకు కృత్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ పొందూరు ఖాదీకి భౌగోళిక గుర్తింపు లభించడం నా ఒక్కరి వల్లే సాధ్యం కాదని ,అందరి సంయుక్త సహకారంతో సుసాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరలోనే ఖాదీ సంస్థను సందర్శిస్తానని పేర్కొన్నారు. పొందూరు ఖాదీకి దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు తీసుకురావడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

**శాశ్వత భవన నిర్మాణానికి వినతి :** ఖాదీ సంస్థ శాశ్వత భవనం నిర్మించి 75ఏళ్లు పూర్తయిందని, శిథిలావస్థకు చేరుకున్న ఈ భవనం పునర్నిర్మాణం చేపట్టాలని ఖాదీ సంస్థ ప్రతినిధివర్గం విన్నవించారు. గతంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పొందూరు ఖాదీ సంస్థను సందర్శించినప్పుడు ఈ విషయాన్ని ఆమె దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

**కార్మికుల సంక్షేమానికి చర్యలు :** ఖాదీ కార్మికులకు ఉచితంగా ఆధునిక పరికరాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని పాలకవర్గం కోరారు. దీనికి కేంద్ర మంత్రి రామ్మోహననా యుడు స్పందిస్తూ పొందూరు ఖాదీని సొంత విషయంగా భావిస్తున్నామని,దీని సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలూ కృషి చేస్తానని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అనకాపల్లి చిన రంగ,దండా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాపాక గ్రామంలో సీసీ డ్రైన్ ,రోడ్డు నిర్మాణానికి చర్యలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పొందూరు మండలం రాపాక గ్రామంలో స్తానిక ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు సీసీ డ్రైన్ ,రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ మేరకు జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు , మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొంచాడ శ్రీరాములు ఇంటి నుండి పిసిని లక్ష్మణ్ ఇంటి వరకు 120 మీటర్ల పొడవుతో 8 లక్షల 50 వేలు అంచనా వ్యయంతో సీసీ డ్రైన్ అండ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీను , సచివాలయ సిబ్బంది మనోజ్ పాల్గొన్నారు. ఎన్నో ఏళ్ల కలను నెరవేర్చినందుకు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# కోట్ల కుటుంబానికి చెడ్డ పేరు తేవాలని చూస్తే సహించం

### టీ ఇ కేశన్న గౌడ్ సలాం తమదే అని తీర్మానం రాసి ఫిర్యాదు

### చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళ్లడం

### ఏంటని ప్రశ్నించిన స్థలం యజమానులు



**డోన్ ప్రజా జ్యోతి :** శనివారం రోజు సాయిబాబా దేవాలయం సమీపంలో గుడి ప్రహరీ గోడ కూల్చివేత విషయంలో స్థానిక ఎమ్మెల్యే కోట్ల కు ఎటువంటి సంబంధం లేదని మహమ్మద్ సమీర్, మాహమ్మద్దు షఫీ, మాలిక్ పటేల్ అన్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిడిపి నేత కేశన్న గౌడ్ నివాసంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సాయిబాబా భక్తులమైన మేము గుడి అభివృద్ధి కొరకు కొంత మొత్తాన్ని ఇవ్వడానికి అంగీకరించామని తెలిపారు. సర్వే నంబర్ 273 కు సంబంధించిన పొలం మా పూర్వీకుల నుండి మాకు వచ్చిందని మహమ్మద్ సమీర్, మాహమ్మద్దు షఫీ, మాలిక్ పటేల్ అన్నారు. అనంతరం కేశన్న గౌడ్ మాట్లాడుతూ కోట్ల కుటుంబానికి చెడ్డపేరు తేవాలని చూస్తే సహించమని అన్నారు. సాయిబాబా గుడి దగ్గర ఉన్న ప్రహరీ గోడ కూల్చివేత గురించి మాట్లాడుతూ టిడిపి పార్టీకి కాని ఎమ్మెల్యే కోట్ల కుటుంబానికి కానీఎటువంటి సంబంధం లేదని అన్నారు. సర్వే నంబర్ 311 కు సంబంధించిన ఆరు ఎకరాల లే అవుట్ కు రస్తా ఇవ్వడానికి గాను సాయిబాబా గుడి కమిటీ సభ్యులు గుడి అభివృద్ధికి 15 లక్షల రూపాయలు ఒప్పందం ప్రకారం చెల్లింపుకు కమిటి సభ్యులు ఒప్పుకున్న తర్వాతనే 60 అడుగుల గోడను తొలగించి రాస్తా ఏర్పాటుకు వచ్చామని తెలిపారు. బహిష్కృత నాయకుడు అని పత్రికలలో రాయడం సరికాదని మంత్రి నారా లోకేష్ పాద యాత్ర నిర్వహిస్తున్న సమయంలో తమను టిడిపి పార్టీలో చురుకుగా పాల్గొనాలన్న విషయం తెలుసు కోవాలన్నారు. డోన్ పట్టణం లో ఎక్కడైనా నాకు ఒక్క సెంట్ స్థలం ఆక్రమించినట్లు నిరూపిస్తే నాకు ఉన్న ఒక్క ఇల్లు అమ్మి సాయిబాబా గుడికి ఇచ్చేస్తానన్నారు. కొందరు నన్ను వ్యక్తిగతంగా దెబ్బ తీయాలని చూస్తున్నారని వారి ఆటలు కొనసాగనివ్వమని కేశన్న గౌడ్ తెలియజేశారు.ఈ కార్యక్రమం లో రాము గౌడ్, కిరణ్ యాదవ్, గోసానిపల్లి మాజీ సర్పంచ్ శ్రీరాములు,వీరంజీ, కుమార్, అశోక్, ఆటో భాష, ఇమామ్ భాష తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు స్వెటర్స్(చలికోట్లు) పంపిణీ

### దివ్యాంగులసేవ - పరమాత్ముని సన్నిధికి త్రోవ

### - సంఘ సేవకులు నక్కలపల్లి కొండారెడ్డి



**డిసెంబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** అంగవైకల్యం శాపం కాదని, దేవుని బిడ్డలైన దివ్యాంగులను ఆప్యాయతానురాగాలతో ఆదరించి, వారి శారీరక, మానసిక రుగ్మతలను ప్రేమ అనే ఔషధంతో నయంచేసేందుకు ప్రయత్నించాలని, తమసేవామిత్రబృందం తరపున సమాజసేవే ధ్యేయంగా ఎన్నోప్రజాహిత కార్యక్రమాలు చేపడుతున్నామని, అందులో భాగంగా తనఆప్తమిత్రుడు కామసముద్రం వెంకటనారాయణరెడ్డి కొంతమంది అనాధలకు, వికలాంగులకు తన శక్తిమేరకు చేయూతనం దిస్తుండడం అభినందనీయమని ప్రముఖ సంఘసేవకులు నక్కలపల్లి కొండారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ముద్దనూరురోడ్డులో ఉన్న వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమాజసేవే ధ్యేయంగా విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి కామసముద్రం వెంకటనారాయణరెడ్డి సహకారంతో 30 మంది దివ్యాంగులకు చలికాలం ఉపయోగపడే స్వెటర్స్ (చలికోట్లు) వితరణగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా దాత వెంకటనారాయణరెడ్డికి దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, సంఘ సేవకులు నక్కలపల్లి కొండారెడ్డి, విశ్రాంత పారామెడికల్ అధికారి బలపనూరు రాజేశ్వరరెడ్డి, తమటం వెంకటనారాయణరెడ్డి, గుణకనపల్లె హరవిలాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో హిందూ సమ్మేళనం-ఘన విజయం





**పోరుమామిళ్ల డిసెంబర్ 28 .12.2025 (ప్రజా జ్యోతి) :** పోరుమామిళ్ల పట్టణంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం ఘనంగా విజయవంతమైంది.ఈ సందర్భంగా వేణుగోపాలస్వామి ఆలయం నుంచి పద్మావతి కళ్యాణమండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో వేలాది మంది భక్తులు, హిందూ సంఘాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.భక్తిగీతాలు, నినాదాలతో పట్టణం మార్మోగింది.శాంతియుతంగా, క్రమబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం పోరుమామిళ్లలో హిందూ ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# తమ కుమార్తె ఆచూకీ తెలపాలి



**డిసెంబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వారం రోజులుగా కనిపించకుండా పోయిన తమ కుమార్తె ఆచూకీ తెలపాలని సీతంపల్లెకు చెందిన కొల్లుబోయిన వీర ప్రతాప్, వెంకటలక్షుమ్మ దంపతులు కోరారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లోని విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ కుమార్తె వయస్సు 17 సంవత్సరాల 10 నెలలు, మైనర్ యువతి అని తెలిపారు. ఈ నెల 20వ తేదీ రాత్రి 11 గంటల తర్వాత కనిపించకుండా పోయిందని, ఆ రాత్రి అంతా వెతికినా కనిపించ లేదన్నారు. తర్వాత రోజు ఉదయం విచారించగా చాపాడు మండలం రామదాసు పల్లె కు చెందిన రాకేష్ అనే మైనర్ యువకుడు కిడ్నాప్ చేసినట్లు తెలిసిందన్నారు. ఆ యువకునికి తమ గ్రామానికి చెందిన అజయ్, అశోక్ అలాగే రామదాసు పల్లె కు చెందిన అజయ్ సహకరించారని వివరించారు. తమ కుమార్తె కిడ్నాప్ పై ఎస్పీ ని కలవగా మహిళా పోలీసు స్టేషను కు రెఫర్ చేశారన్నారు. అక్కడ డీఎస్పీ వారం రోజులైనా ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. తమ కుమార్తె బ్రతికి వుందో లేదో కూడా తెలియడం లేదని కన్నీటి పర్యంతం అయ్యారు. ఇప్పటికైనా పోలీసులు తమ కుమార్తె ఆచూకీ కనుగొనాలని కోరారు.

# గడప లోపలే కులం...గడప దాటితే మనమంతా హిందువులం




## - మాతాజీ విద్యా చైతన్యానంద

**దువ్వూరు, డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి )** కులం అనేది గడప లోపల మాత్రమే ఉండాలని, గడప దాటి బయటకు వస్తే మనమంతా హిందువులమనే భావనతో ఉండాలి" అని బ్రహ్మంగారిమఠం శ్రీ అచలానంద ఆశ్రమం మాతాజీ శ్రీ శ్రీ విద్యా చైతన్యానంద పేర్కొన్నారు .ఆదివారం మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో రామాలయం వద్ద నిర్వహించిన 'హిందూ సమ్మేళన' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.?ఘనంగా సాగిన ప్రదర్శనలు ?రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ యస్ యస్ ) స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా, ముందుగా గుడిపాడు సెంటర్ నుండి సభా ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న సింగన పల్లె, గుడిపాడు గ్రామాలకు చెందిన కోలాట బృందాలు చేసిన ప్రదర్శనలు భక్తులను, గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.??ఈ కార్యక్రమంలో జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్, ప్రధాన వక్త ఉల్లి బాల రంగయ్య మాట్లాడుతూ,దేశ రక్షణ కోసం, ధర్మ రక్షణ కోసం హిందువులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా హిందూ సోదరులందరూ ఒకే తాటిపైకి రావాలని కోరారు.ఈ సమ్మేళనానికి చుట్టుపక్కల గ్రామాల నుండి హిందూ సోదరులు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. రామాలయ ప్రాంగణం భక్తి గీతాలు, జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగింది. కార్యక్రమంలో స్థానిక పెద్దలు, యువకులు మరియు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర స్వామిఆలయాన్ని సందర్శించిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్.





**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్. కొట్టి రామం. డిసెంబర్ 28. :** పోడూరు మండలం కవిటం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పార్వతీ సమేత ఉమామహేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాత శివాలయంలో జరిపిన ప్రత్యేక పూజలలో పాల్గొని, వేద పండితుల ఆశీర్వచనాలను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ త్రినాధ రావు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి హరి సూర్య ప్రకాష్,సర్పంచ్ సి హెచ్ పూర్ణిమ ఎంపీపీ సబ్బితి సుమంగళి జిల్లా బిజెపి అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి మాజీ అధ్యక్షులు ఎన్ తాతాజీ కూటమి నాయకులు యర్రంశెట్టి పద్మారావు జక్కంపూడి కుమార్ చింతపల్లి రమేష్ శెట్టి ప్రసాదరెడ్డి నరేంద్రరెడ్డి త్రినాథరెడ్డి కె భారతి సి హెచ్ మురళీ వై నర్సింహారాజు ఎం గంగాధరరెడ్డి స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ స్థానంలో ఓపిఎస్ ను వెంటనే పునరుద్ధరించాలి

## - ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి



**డిసెంబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ స్థానంలో ఓపిఎస్ ను వెంటనే పునరుద్ధరించాల ఉపాధ్యాయ సంఘాల గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి కోరారు. ఆదివారం స్థానిక శ్రీరాములపేట లోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, ప్రముఖ న్యాయవాది సివి సురేష్ మరియు ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాటిన సిపిఎస్ రద్దు పోరాటమనే విత్తనమే నేడు సిపిఎస్ ఉద్యోగులకు గ్రాటిట్యూడ్ మరియు ఫ్యామిలీ పెన్షన్లను సాధించి పెట్టింది ఈ సంఘ పోరాటం వల్లనే 2003 డీఎస్సీ వారికి త్వరలో పాత పెన్షన్ అమలు జరిగి తీరుతుంది అని తెలిపారు. ప్రముఖ న్యాయవాది సి వి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు అందరికీ పాత పెన్షన్ అమలులో న్యాయ సంబంధమైన సహాయాన్ని అందించడానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంఘం మొదలుపెట్టినప్పటి నుంచి తాను ప్రత్యక్షంగా సిపిఎస్ ఉద్యోగుల పోరాటాన్ని గమనిస్తూనే ఉన్నానని అతి త్వరలో వారికి అందరికీ పాత పెన్షన్ అమలు కావాలని ఆకాంక్షించారు. ఏపీ సిపిఎస్ ఈఏ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్ ఆర్ వెంకట జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన్ సంవత్సరం లో అయినా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి హరేంద్ర, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి హుస్సేన్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుస్సేన్ పీరా చాంద్బాషా,జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోరకలి బాల జోజప్ప, చౌడం చౌడయ్య, మహమ్మద్ రిజ్వాన్ అలీ, మురళి మోహన్, రాఘవేంద్ర,కురుకుటి సుధాకర్, పాలుబోయిన పుల్లయ్య ,కౌశిక్ సానా వెంకటరమణయ్య, సానం ఈశ్వర్ రెడ్డి ,చంద్రఓబుల రెడ్డి ,సుబ్బారెడ్డి, గండికోట బాబా,జహీర్ అబ్బాస్, ఫయాజ్ హుస్సేన్, మధు, రామిరెడ్డి, పాలిటెక్నిక్ ఆల్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పంగా సురేంద్రనాథ్ రెడ్డి, నాగేంద్రారెడ్డి, సచివాలయ సంఘ ఉద్యోగులు కిరణ్ ,పీరయ్య, స్వరూప్ కుమార్, నల్లం ఆంజనేయులు, కాంట్రాక్టు లెక్చరర్ అసోసియేషన్ పోలు నాగేంద్రారెడ్డి, రాష్ట్ర సెన్సార్ బోర్డు మాజీ సభ్యులు పంజగల మధుసూదన బాబు, గండికోట షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఇసుక వే బిల్లుల పట్టివేత ప్రక్కిలంకలో తెల్లవారుజామున సంయుక్త తనిఖీలు

## - రెండు వాహనాలు స్వాధీనం ఎడి మైన్స్ డీ ఫణి భూషణ్ రెడ్డి



**తాళ్లపూడి, డిసెంబర్ 28 ,ప్రజాజ్యోతి న్యూస్ :** జిల్లా గనులు % భూగర్భ శాఖ , జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో కలిసి 28.12.2025 తేదీ తెల్లవారుజామున సుమారు 1.30 గంటలకు ప్రక్కిలంక గ్రామంలో ఆకస్మిక సంయుక్త తనిఖీలు నిర్వహించడం జరిగిందనీ జిల్లా మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.ఈ తనిఖీల్లో ఇసుకను తరలిస్తున్న %ూా39ూ0007, ూా37ుజు%6979 నంబర్లతో ఉన్న రెండు వాహనాలను గుర్తించి తనిఖీ చేయగా, డ్రైవర్లు చూపిన వే బిల్లులపై ఉన్న క్యూ ఆర్ కోడ్లను 'విజిలెన్స్ యాప్ ఫర్ సాండ్ బిల్స్' ద్వారా స్కాన్ చేయగా, యాప్‌లోను, ఆంధ్రప్రదేశ్ ఇసుక నిర్వహణ వ్యవస్థ (ఏపిఎస్ఎంఎస్) పోర్టల్‌లోను ఎటువంటి డిస్పాచ్ వివరాలు లభించలేదనీ గుర్తించడం జరిగింది. అదేవిధంగా, వే బిల్లులపై ముద్రించిన ఫాంట్ శైలి, (ఏపిఎస్ఎంఎస్) డిస్పాచ్ యాప్ ద్వారా జారీ చేసే అసలు వే బిల్లుల ఫాంట్‌కు భిన్నంగా ఉండటంతో, సంబంధిత వే బిల్లులు నకిలీవిగా నిర్ధారణ చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ నేపథ్యంలో సదరు రెండు వాహనాలను స్వాధీనం చేసుకొని, తాళ్ళపూడి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు భద్రపరచుటకు అప్పగించామన్నారు. అలాగే, ప్రక్కిలంక-1 డిసిల్టేషన్ రీచ్‌లో డిసిల్టేషన్ చేసి ఇసుక రవాణాకు ఏజెన్సీగా ఎంపికైన 'ది గణేష్ బోట్స్మెన్ %డ% సాండ్ వర్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్' సంస్థ నకిలీ ఇసుక వే బిల్లులు జారీ చేసినట్లు గుర్తించడంతో, చట్ట ప్రకారం తగిన సెక్షన్ల కింద చర్యలు తీసుకునేందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాళ్ళపూడి పోలీస్ స్టేషన్ అధికారులను కోరారు. తదుపరి చర్యగా, సదరు సొసైటీకి కేటాయించిన శాండ్ సప్లై పాయింట్ లాగిన్ ఐడీని (ఏపిఎస్ఎంఎస్) పోర్టల్‌లో బ్లాక్ చేయడం జరిగింది.ఇకపై ఏ ఇసుక రీచ్ ఏజెన్సీలు అయినా నకిలీ వే బిల్లులు జారీ చేసినట్లు తేలితే, సంబంధిత ఏజెన్సీని రద్దు చేయడమే కాకుండా, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా గనులు %డ% భూగర్భ శాఖ అధికారి హెచ్చరించారు.ఈ సంయుక్త ఆపరేషన్‌లో జిల్లా గనులు %డ% భూగర్భ శాఖ సర్వేయర్ పట్నాల శ్రీనివాస్, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు పితాని వెంకట్ శంఖుస్థాపనలు.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. డిసెంబర్ 28.** ఆచంట శాసన సభ్యులు పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ ఆదివారం పెనుమంట్ర ఆచంట పోడూరు మండలాలలో పలు శంఖుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్నారు. పెనుమంట్ర మండలం భట్లమగుటూరు గ్రామంలో పి ఎమ్ ఎ జి వై నిధులనుండి 20 లక్షలు అంచనా వ్యయంతో అరుంధతిపేట, ఇందిరమ్మ కాలనీ లో నిర్మించనున్న డ్రైనేజీలుకు పితాని వెంకట్ శంకుస్థాపన చేశారు. భట్లమగుటూరు గ్రామములో శ్రీ కేశవ స్వామి దేవస్థానము నూతన ఆలయ కమిటీ ధర్మకర్తలు ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథిగా యువ నాయకులు పితాని వెంకట్ పాల్గొన్నారు. నూతన కమిటీ ఛైర్మన్ గా వర్ణకవి దుర్గాప్రసాద్ రాజు ట్రస్ట్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కొయ్యేటిపాడు గ్రామంలో పిఎమ్ ఎ జి వై నిధులు నుండి 20 లక్షలు అంచనా వ్యయంతో ఎస్సీ కాలనీ లో డ్రైనేజీలు శంకుస్థాపన కార్యక్రమంలో పీతాని వెంకట్ పాల్గొన్నారు. పోడూరు మండలం గుమ్మలూరు గ్రామంలో వల్లూరు , గుమ్మలూరు అర్ అండ్ బి రోడ్డు నుండి దక్షిణ పాలెం వరకు జిల్లా పరిషత్ నిధుల నుండి 15 లక్షలు అంచనా వ్యయంతో బిటి రోడ్డునకు అత్యవసర మరమత్తులు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అచంట మండలం వల్లూరు గ్రామంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్, జనసేన పార్టీ ఆధ్వర్యంలో పాలకొల్లు వారి ఆపద్బాంధు బ్లడ్ బ్యాంక్ నిర్వహించిన మెగా రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన పితాని వెంకట్ అనంతరం రక్త దానం చేసినవారికి అభినందనలు తెలియజేసి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎన్టీఆర్ ఫ్యాన్స్ మరియు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పాల్గొన్నారు. ఆచంట మండలం ఆచంట వేమవరం గ్రామంలో వెంకటాయపాలెం లో 20 కి.లీ. ట్యాంక్ 16 లక్షలు అంచనా వ్యయం, లింగరాజు చెరువు 40 కి.లీ. ట్యాంక్ 32 లక్షల అంచనా వ్యయం, పెద్ద అరుంధతి పేట 20 కి.లీ. ట్యాంక్ 16 లక్షల అంచనా వ్యయంతో ఓ హెచ్ యస్ అర్ ట్యాంకులకు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పితాని వెంకట్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు కూటమి నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# ఇటుక కాలాలంటే - చెట్టు చావాలి!

## కన్నీరు పెడుతున్న వృక్షాలు
## జీవరాశులకు ప్రాణ వాయువు
## అయినా చెట్లను నరికి సొమ్ము
## చేసుకుంటున్న అక్రమణా దారులు
## పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు





లక్షల జీవరాశులకు ప్రాణవాయువు అయినటువంటి చెట్లను కొంతమంది అక్రమణదారులు ఫారెస్ట్ అధికారుల పర్మిషన్ లేకుండా వృక్షాలను తొలగించి అడవి తల్లికి కన్నీరు పెట్టిస్తున్నారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలుచర్చించుకుంటున్నారు. వివరాల్లోకెళితే నందవరం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఫారెస్ట్ అధికారుల పర్మిషన్ లేకుండా చెట్లను నరికి యదేచ్ఛంగా ఇటుకుల బట్టిలకు అమ్మి సొమ్ము చేసుకు ంటున్నారని బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆక్సిజన్ కలుషితమై అనేక రోగాలతో ఇబ్బందులు పడుతున్న మాన వాళికి ప్రాణవాయువు అయినటువంటి వృక్షాలను నాశనం చేస్తున్న అధికారులుచూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు ఆగమ్యకోచరంగా ఉంది .ఇప్పటికైనా సంబంధిత అధి కారులు చొరవ తీసుకొని వృక్షాలను కాపాడవలసిన అవ సరం ఎంతైనా ఉంది. లేనిఎ క్షంలో ప్రాణవాయువును డ బ్బు పెట్టి కొనవలసి వచ్చిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. నియోజకవర్గం బిజెపి నే త దేశాయ్ గురు రాజారావు స్పందిస్తూ చెట్లను రక్షించాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాడంతో ప్రాణవాయువు అయినటువంటి చెట్లను ఇష్టానుసారంగా నరకడం వలన,పర్యావరణ పరిరక్షణ లోపించి అనేక మైనటువంటి ప్రకృతి విఘూతాలకు నష్టం జరిగే ప్రమాదం ఉంది. కాబట్టి వృక్షాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.

# మహిళల రక్షణే లక్ష్యంగా కొనసాగుతున్న పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్

## గ్రామాలు-కాలనీల్లో మహిళా భద్రత పై విస్తృత అవగాహన కార్యక్రమాలు



**డిసెంబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు, "మహిళా భద్రత స్పెషల్ డ్రైవ్ మాసం"లో భాగంగా, వై.ఎస్.ఆర్ కడప జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, కాలనీలు, పట్టణ ప్రాంతాల్లో పోలీస్ అధికారులు అవగాహన కార్యక్ర మాలు. శనివారం పోలీస్ అధికారులు ప్రత్యక్షంగా గ్రామాలు, కాలనీలను సందర్శించి మహిళలు, యువతులు, బాలికలతో, డ్వాక్రా మహిళలతో ముఖాముఖీగా మాట్లాడి వారి భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా మహిళల రక్షణ, గౌరవం, హక్కుల పరిరక్షణకు సం బంధించిన భారత న్యాయ సంహిత లోని ముఖ్యమైన చట్టాలు, శిక్షల వివరాలు, వాటి ప్రాముఖ్యతను సవివరంగా వివరి ంచారు. మహిళలపై జరిగే వేధింపులు, గృహ హింస, బాలి కలపై నేరాలు వంటి సంఘటనలు జరిగితే భయపడకుండా వెంటనే పోలీస్ సహాయం తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పి ంచారు. అనుమానాస్పద లిం కులు క్లిక్ చేయకూడదని, అపరిచిత కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని, వ్యక్తిగత వివ రాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించా రు. మొబైల్ ఫోన్‌లు, సోషల్ మీడియా వేదికల ద్వారా ఎదు రయ్యే ప్రమాదాలను అను మా నం వచ్చిన వెంటనే పోలీస్ సిబ్బందికి లేదా సైబర్ సెల్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపా రు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు లేదా సైబర్ మో సాల సమయంలో తక్షణ సహా యం కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తు చేశారు. డయల్ -112 అత్యవసర పోలీస్ సహాయం ,10 91 - మహిళలపై వేధింపులు,181 - గృహ హింస, మహిళా సహాయం,1098 - చైల్డ్ లైన్ (పిల్లల రక్షణ),1930 - సైబర్ నేరాల టోల్ ఫ్రీ నంబర్,సైబర్ మిత్ర - సైబర్ అవగాహన, సహాయంమహిళల భద్రత పరిరక్షణలో పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# సిఐ బిఎస్ అప్పారావు,ఎస్సై లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ








**కాకినాడ జిల్లా డిసెంబర్ 28( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ):** ప్రతి ఒక్కరూ వారానికి ఒక రోజు సైకిల్ తొక్కడం వల్ల శరీరానికి మేలు చేయడమే కాక పర్యావరణానికి మేలు కలుగుతుందని ప్రత్తిపాడు సిఐ బిఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం అన్నారు.ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పోలీస్ సిబ్బంది,యువకులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ బిఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఫిట్ ఇండియా కార్యక్రమానికి పిలుపునిచ్చాయని,ఇందులో భాగంగా ప్రతి ఆదివారం సండే ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ నిర్వహిస్తుందన్నారు.ప్రస్తుతం మనమందరి జీవన శైలిలో ప్రతిరోజూ ఎక్కువగా మోటార్ సైకిళ్ళు,కార్లలో ప్రయాణించడం జరుగుతుందని,ఆధునిక సౌకర్యాలతో జీవనం సాగిస్తున్నప్పటికీ,శారీరక చురుకుదనం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని అన్నారు.మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం,ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ప్రస్తుత కాలంలో అత్యంత ముఖ్యమని,అందులో భాగంగా తమ దైనందిన జీవనశైలిలో కొంత సమయం సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.పోలీస్ సిబ్బంది ప్రతి రోజు విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని,అలాంటి సమయంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం తప్పనిసరని,కావున సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక దఢత్వం,ఆరోగ్యాన్ని కాపాడుకోడమే ఈ కార్యక్రమం ముఖ్యోదేశమని తెలిపారు.

# విలేజ్ మార్కెట్ నిర్వీర్యం

## శిలాఫలకాన్ని కనుమరుగుచేస్తున్న వైన్యం
## చోద్యం చూస్తున్న పాలకులు,అధికారులు
## మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్





**నందవరం డిసెంబర్ 28(ప్రజా జ్యోతి)** :మండల కేంద్రం లో విలేజ్ మార్కెట్ నిర్వీర యమైందని టిడిపి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావ్ దేశాయ్ తెలిపారు.నందవర గ్రామ ప్రజల సంక్షేమం కొరకు,రైతులు,వ్యాపారులు కూరగాయలు అమ్మటానికి గత టిడిపి ప్రభుత్వం హాయంలో విలేజ్ మార్కెట్ నిర్మాణాన్ని చేప ట్టామన్నారు. 2018 వ సంవత్సరంలో అప్ప టి మంత్రి నార లోకేష్ శంకుస్థాపన చేశారన్నారు.మార్కెట్ ప్రారంభంలో శిలాఫలకము నిర్మించాము ప్రస్తుతం అది కనుమరుగైపోయే పరిస్థితి నెలకొంది.శిలాఫలకం ముందు వ్యాపార నిమి త్తం ఆదివారం బంకును వేయడం జరిగింది.మా ప్రియతమ నాయకులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేరు ఉన్న శిలాఫలకం కనిపించకుండా బంకును అడ్డంగా ఉంచారు.గ్రామంలో అధికారంలో ఉన్న వైసిపి నాయకులు అటువంటి వ్యాపారులను ప్రోత్సహించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. శిలాఫలకం ముందు ఏర్పాటుచేసిన బంకును తొలగించాలని లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.విలేజ్ మార్కెట్ కూరగాయలు విక్రయించడానికి ప్రస్తుతం విశాలమైన ప్రదేశం ఉన్న ఆ ప్రదేశంలో వ్యాపారాన్ని నిర్వహించలేమని వ్యాపారం చేసే మహిళలు, మరియు కూరగాయలను తీసుకురావడానికి వెళ్లలేమని గ్రామ మహిళలు తమ దృష్టికి తెలిపారున్నారు. ప్రస్తుతం ఆ ప్రదేశం మందుబాబులకు మద్యం సేవించడానికి,టి సేవించడానికి పురుషులకు అడ్డగా మారిందని అటువంటి ప్రదేశంలో తమకు భద్రత ఎక్కడు ందని మహిళలు తమ బాధను తమ దృష్టికి తెలిపారన్నారు.వ్యాపారులు కూరగాయలను రోడ్లపైనే అమ్మకాలు నిర్వహిస్తున్నారు.రోడ్డుపైన అమ్మకాలు జరగడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది.దుమ్ము ధూళి చేరిన కూరగాయలు కొని తినడం వలన ప్రజలు అనారోగ్యాలు పాలవుతున్నారని ఆయన మండిపడ్డారు. పంచాయతీ కార్యాలయం ముందే ఈ తథాంగమంతా జరిగిన గ్రామ పాలకులు, పంచాయతీ,మండల అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా స్పందించి మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టి మార్కెట్ సదుపాయాలను ప్రజలకు అందించాలని ఆయన కోరారు.

# శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయంలో మూడు రోజులపాటు వైకుంఠ ఏకాదశి దర్శనాలు

## - దేవస్థానం చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి



**డిసెంబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : పులివెందులలో వెలిసిన మధ్య రంగా ప్రసిద్ధి చెందినటువంటి శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని మూడు రోజులపాటు వైకుంఠ ఉత్తరద్వార దర్శన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు రంగనాథ స్వామి దేవస్థానం చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, కార్యనిర్వాహ ణాధికారి కె.వి.రమణలు వెల్లడించారు. డిసెంబర్ నెల 30వ తేదీన స్వామివారి పుట్టల ద్వారా దర్శన కార్యక్రమాలు ప్రారంభమై 2026 ఒకటవ తేదీ వరకు కొనసాగుతాయని ఆయన వెల్లడించారు. 31వ తేదీన శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణం అన్నప్రసాద కార్యక్రమాలు ఉంటాయన్నారు. 2026 జనవరి ఒకటో తేదీన స్వామివారి కి ప్రత్యేక అభిషేకాలు, పూజలు అలాగే సాయంత్రం నూతనంగా నిర్మించిన కోనేరు నందు శ్రీ రంగనాథ స్వామి వార్ల తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

### జనవరి 14న శ్రీ రంగనాథస్వామి గోదాదేవిల కళ్యాణం.

పులివెందులలో వెలిసిన మధ్యరంగంగా ప్రసిద్ధి కెక్కిన శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయంలో భోగి పండుగ నాడు అనగా జనవరి 14న శ్రీ రంగనాథ స్వామి, గోదాదేవి అమ్మవార్ల కళ్యాణోత్సవం ఉంటుందని ఆయన వెల్లడించారు. అనంతరం అన్నప్రసాద వితరణ, తీర్థ ప్రసాద కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు ఈ కార్యక్రమాల విరివిగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు.

# అంబేద్కర్ సర్కిల్‌లో హ్యాపీ సండే ఉత్సవం



**బాపట్ల డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆదివారం సాయంత్రం హ్యాపీ సండే.కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ ఆదేశాలు, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారతీయ సాంప్రదాయ నృత్యాలు సంస్కృతీ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని, యువతకు సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంచుతాయని ఆయన పేర్కొన్నారు.పాఠశాల, కళాశాల విద్యార్థులు కూచిపూడి, భరతనాట్యం నృత్యాలతో అలరించగా, కర్రసాము ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి సర్వేపల్లి మల్లిఖార్జున రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ, టీడీపీ పట్టణ అధ్యక్షులు గొల పల శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు నారాయణ భట్టు, రాష్ట్ర నాటక అకాడమీ డైరె క్టర్ మందపాటి ఆంద్రెయతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ రంగయ్య ను గ్రామ దేవత సవారమ్మ జాతరకు ఆహ్వానించిన వైసీపీ నాయకులు.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 28,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు అనంతపురం నగరం మాజీ ఎంపీ తలారి రంగయ్యను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన కుందుర్పి మండల వైసీపీ నాయకులు,జాతర ఆహ్వాన పత్రికను అందజేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు.కుందుర్పి మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సవారమ్మ దేవి జాతర మహోత్సవానికి రావాలని కోరుతూ వైసీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ ఎంపీ తలారి రంగయ్యను గ్రామ నాయకులు సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బెస్తరపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఈ భారీ జాతర మహోత్సవానికి 2026, జనవరి 6వ తేదీ (మంగళవారం) నాడు ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ అబ్జర్వర్ దొడగట్ట నారాయణ,ఎ ఠ.హనుమంత రాయుడు,కుందుర్పి మండల వైసీపీ కన్వీనర్,వి.హనుమంతరాయుడు, బెస్తరపల్లి సర్పంచ్,బి.ఎం.ఓబులేష్ ఎంపిటిసి,హనుమేశప్ప మాజీ సర్పంచ్,విజయ్ కుమార్ ఎనుములదొడ్డి సర్పంచ్, జడ్పీటీసీ గుద్దెళ్ళ నాగరాజు,మరియు ఇతర కార్యకర్తలు,గ్రామ ప్రముఖులు ఉన్నారు.

# మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం

## టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్




**ఎమ్మిగనూరు డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కడివెళ్ళ గ్రామానికి చెందిన గొల్ల నవీన్ వయస్సు 25, అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి చెందిన కుటుంబానికి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ మృతుడు భార్య గొల్ల శృతి కి పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.మృతి చెందిన నవీన్ కు కూతురు ఉంది.ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడిన కార్యకర్తలకు తగిన న్యాయం చేస్తాం

### గుమ్మనూరు ఈశ్వర్ గారు..





**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** ఈరోజు పామిడి మండలం పాళ్యం తండా గ్రామం నందు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ. గుమ్మనూరు జయరాం గారి తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ శ్రీ. గుమ్మనూరు ఈశ్వర్ గారు 30లక్షల %చీ=+ూ% నిధులతో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ గారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు, అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ గారు సీసీ రోడ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ గారు మాట్లాడుతూ %చీ=+ూ% నిధులు గ్రామానికి 30లక్షల నిధులు వచ్చాయి పార్టీ కి కష్టపడిన కార్యకర్తలకే ఈ పనులు అప్పగించి తగిన న్యాయం చేస్తున్నామని మేము ఏ కార్యకర్త దగ్గర ఒక్క రూపాయి తీసుకోకుండా వారు బాగుపడాలని ఈ పనులు వారికి ఇవ్వడం జరిగింది అని అలాగే ఎవరైనా పలానా నిధులు కింద మీకు వర్కులు వచ్చాయి మాకు కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తే వెంటనే తమకు తెలియజేయండి అని కార్యకర్తలకు గుమ్మనూరు ఈశ్వర్ గారు తెలిపారు.. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీమతి తేజోష్నా గారు, హేమ్లా నాయక్ గారు మరియు పామిడి మండల మరియు పట్టణ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు మరియు పాళ్యం తండా గ్రామ ప్రజలు పాల్గొన్నారు...


## వైసీపీ పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి..మాజీ ఎంపీ తలారి రంగయ్య.

### రంగయ్య ను ఘనంగా సన్మానించిన వైసీపీ నాయకులు.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 28,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్యను ఆదివారం పలువురు వైసీపీ మండల అబ్జర్వర్లు మర్యాదపూర్వకంగా అనంతపురం నగరంలోని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఇటీవలే కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు అబ్జర్వర్లుగా నియమితులైన నాయకులు ఆయనను కలిసి,తమకు ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.తలారి రంగయ్యను కలిసిన వారిలో కంబదూరు రూరల్ అబ్జర్వర్ దొడగట్ట నారాయణ,కళ్యాణదుర్గం అబ్జర్వర్ జె సోమనాథ్ రెడ్డి, కంబదూరు టౌన్ అబ్జర్వర్లు కోనాపురం గంగాధర,పి.చంద్రశేఖర్ రెడ్డి,కుందుర్పి అబ్జర్వర్ ములకనూరు తిమ్మరాయుడు,బ్రహ్మసముద్రం అబ్జర్వర్ బోయ గణేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ.పార్టీ పటిష్టత కోసం అబ్జర్వర్లు క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించాలని సూచించారు.అదే విధంగా నాయకులు,కార్యకర్తలు అందరూ సమన్వయంతో,సమిష్టిగా పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు.నియోజకవర్గ బలోపేతానికి,పార్టీ శ్రేణుల సంక్షేమానికి అబ్జర్వర్లు వారధిగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

## బ్లాక్ బెల్ట్ టెస్ట్ ఎగ్జామ్ లో... శ్రీ శ్రీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని గొర్రె రమ్యశ్రీకి మొదటి స్థానం...!!!




**జి.కొండూరు:( డిసెంబర్ 28, ప్రజా జ్యోతి నాగేశ్వరరావు బ్యూరో జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామంలో.... టమాటా మార్కెట్ నందు నెలకొని ఉన్న శ్రీ శ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్ కొల్లు కిరణ్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ... విజయవాడ, సింగ్ నగర్ లో " కియో- జపాన్- షోటో కాన్ కరాటే ఇండియా" ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ టెస్ట్ ఎగ్జామ్ లో... శ్రీశ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని గొర్రె. రమ్యశ్రీ మొదటిస్థానం సాధించిందని,కొల్లు కిరణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా డైరెక్టర్ కొల్లు కిరణ్ కుమార్......మొదటిస్థానం సాధించిన గొర్రె.రమ్యశ్రీ ని అభినందిస్తూ... ప్రతి విద్యార్థిని ఈ లక్ష్యంతో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగానే కరాటే కోచ్ పి. మురళీ తెలుపుతూ ఆడపిల్లలకు స్వీయరక్షణకు తీసుకునే చర్యలలో ఇలాంటి నైపుణ్యాలు ఎంతో దీవాదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు గొర్రె.రమ్యశ్రీ ని ఘనంగా సత్కరించారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో 200 మంది దివ్యాంగులకు అన్నదానం

### వికలాంగుల సదస్సులో పాల్గొన్న నియోజకవర్గ అధ్యక్షులు జక్కుల కిరణ్




**బద్వేల్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్):** అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బద్వేల్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో జరిగిన వికలాంగుల సదస్సుకు దివ్యాంగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు మరియు బద్వేల్ నియోజకవర్గం కమిటీ ఆహ్వానం మేరకు మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు జక్కుల కిరణ్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా జక్కుల కిరణ్ మాట్లాడుతూ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన దివ్యాంగుల పోరాట సమితి సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి కడప జిల్లా అధ్యక్షులు జస్టిఅది భాస్కర్ గార్ల ఆధ్వర్యంలో దివ్యాంగుల హక్కుల సాధనకు మాల మహానాడు వెన్నంటి ఉంటుందని అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా దివ్యాంగులను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుని ఎలక్షన్లకు ముందు హామీలు ఇచ్చి ఎలక్షన్ల తర్వాత గాలికి వదిలేస్తున్నారని అలా కాకుండా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని వారి జీవనోపాధికి,వారి మనుగడకు ప్రోత్సాహకాలు కల్పించాలని అన్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యుల కోరిక మేరకు కార్యక్రమానికి విచ్చేసిన 200 మంది దివ్యాంగులకు మాల మహానాడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం నియోజకవర్గ అధ్యక్షులు జక్కుల కిరణ్ ను వికలాంగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేష్ గారు గౌరవప్రదంగా శాలువాతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేల్ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్,జిల్లా కార్యవర్గ సభ్యులు బాల ఓబయ్య,ఏరియా సహాయ కార్యదర్శి ఇమ్మానియేల్,పడిగే వెంకటరమణ,సీనియర్ దళిత నాయకులు కూకట్లపల్లి మురళి వివిధ రకాల ప్రజా సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలి

### సి ఐ టీ యూ పిలుపు




**డోన్ ప్రజా జ్యోతి :** సిఐటియు 18వ అఖిల భారత మహాసభల సందర్భంగా మహాసభలను జయప్రదం చేయాలని నంద్యాల జిల్లాలో మూడు ప్రాంతాల నుండి ప్రజా చైతన్య జాతాలు ప్రారంభం అయ్యాయి.డోన్ పట్టణం నుండి బయలుదేరుతున్న 3వ జాతాను సీనియర్ నాయకులు జి.కొండయ్య ఆదివారం బేతంచెర్ల సర్కిల్ సిఐటియు కార్యాలయం దగ్గర సిఐటియు జెండాను ఊపి జాతాను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,సీనియర్ నాయకులు పి.రామాంజనేయులు,మండల కన్వీనర్ ఎవి. భాస్కర్ రెడ్డి,కో కన్వీనర్ బి.నాగమద్దయ్య పట్టణ ఉపాధ్యక్షులు నక్కీ శ్రీకాంత్ మాట్లాడుతూ సిఐటియు 18 వ అఖిలభారత మహాసభలు డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయని జనవరి 4వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ లో భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహించబడుతుందని ఈ మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక కర్షక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చిస్తారని దేశ సంపదను కార్పోరేట్ల పరం చేస్తూ పని గంటల పెంపు బ్రిటిష్ కాలం నుండి కార్మికులు పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాల రద్దు విశాఖ ఉక్కు తో సహా ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ రైతులకు కనీస మద్దతు ధర ఉపాధి చట్టం తదితర సమస్యలపై చర్చ జరుగుతుందని దేశ సంపదను ఉద్యోగ కార్మిక హక్కులను కాపాడుకోవడానికి సిఐటియు మహాసభలలో చర్చించుకుని భవిష్యత్తు పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు కార్మికులు కర్షకులు మేధావులు యువకులు పాల్గొని జనవరి 4న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.అనంతరం ప్రచార జాత ప్యాపిలి మండలానికి బయలుదేరి వెళ్ళింది.ఈ కార్యక్రమంజలో నాయకులు బాబయ్య ఎర్రన్న రామబుగ్గడు రామాంజి బాబు బాలు సుబ్బయ్య తిరుపాలు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపుంజును ఈత కొట్టించడానికి వెళ్లి తండ్రి, కొడుకులు మృతి

### నర్సింగపేటలో తీరని విషాదం..

### ఒకేసారి ఇద్దరు మృతితో కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు





**కూనవరం,డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో ఆదివారం ఘోర విషాదం చోటు చేసుకుంది. సరదాగా సాగాల్సిన ఆదివారం ఆ కుటుంబంలో తీరని శోకాన్ని నింపింది.పందెం కోడి పుంజుకు ఈత కొట్టించాలని వెళ్లిన తండ్రీకొడుకులు ప్రమాదవశాత్తు వ్యవసాయ నీటి గొయ్యిలో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.స్థానిక నర్సింగపేట గ్రామానికి చెందిన సింహాద్రి అప్పారావు (42) తన కుమారుడు సింహాద్రి జస్వంత్ (14)తో కలిసి గ్రామంలోని ఆశ్రమ పాఠశాల సమీపంలో ఉన్న వ్యవసాయ నీటి గొయ్యి వద్దకు వెళ్లారు.సంక్రాంతి పండుగ సమీపిస్తుండటంతో,తమ పందెం కోడి పుంజును దృఢంగా తయారు చేసేందుకు దానికి ఈత కొట్టించాలని వారు భావించారు.నీటి గొయ్యి వద్ద కోడిని ఈత కొట్టిస్తున్న క్రమంలో, ప్రమాదవశాత్తు ఒకరు నీటిలో పడిపోగా,వారిని రక్షించే ప్రయత్నంలో మరొకరు కూడా లోతుకు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది.గుంటలో పేరుకుపోయిన బురద,నీటి లోతు ఎక్కువగా ఉండటంతో ఇద్దరూ బయటకు రాలేక అక్కడికక్కడే జలసమాధి అయ్యారు.ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.తండ్రీ కొడుకులు ఎంతసేపటికీ ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, స్థానికులతో కలిసి వెతకగా..నీటి గుంట వద్ద వారి మృతదేహాలు లభ్యమయ్యాయి.చేతికి అందిన కొడుకు,ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తండ్రి ఒకేసారి మృత్యువాత పడటంతో నర్సింగపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి భార్య, బంధువుల రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## క్యాన్సర్ తో బాధపడుతున్న హనీమి రెడ్డి అను పేషెంట్ కు ఎబి పాజిటివ్ రక్తం ఇప్పించిన ప్రాణదాత సేవా సమితి

### రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి




**గుంతకల్లు డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** ఆదివారం పట్టణం లోని ప్రీతి నర్సింగ్ హోమ్ నందు హనీమి రెడ్డి అను క్యాన్సర్ పేషెంట్ కు ఎబి పాజిటివ్ రక్తం అవసరం కాగా పేషెంట్ తరఫున వారు ప్రాణదాత సేవా సమితి సభ్యుడు హనుమంతు ని సంప్రదించగా ఎబి పాజిటివ్ రక్తదాత అయినటువంటీ అహ్మద్ షేక్ కి ఫోను చేయగా వెంటనే స్పందించి గుంతకల్లు గోపి బ్లడ్ బ్యాంక్ కొచ్చి రక్తదానం చేశారు. సకాలంలో స్పందించిన రక్తదాత ఎన్ని పనులు ఉన్నా వదులుకొని వచ్చి రక్తదానం చేయడానికి వచ్చిన రక్తదాత అహ్మద్ షేక్ కి ప్రాణదాత సేవా సమితి తరఫున ప్రత్యేక దన్యవాద ములు తెలిపారు.రక్తదానంలో పాల్గొన్నవారు 108 సార్లు రక్తదాత తిప్పన్న, హస్సేన్, పరశురాం,హనుమంతు,బర్మశాల రఘు,రవిశంకర్, అది, రాజు,గఫూర్,ఎఎన్ఎం సంధ్య. తదితరులు పాల్గొన్నారు.

# జిన్నూరు కోఆపరేటివ్ సొసైటీకి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు.




**పాలకొల్లు.ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం డిసెంబర్ 28.** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీలలో ఈ ఏడాది ఉత్తమ పనితీరు కనబరిచిన పశ్చిమగోదావరి జిల్లా పో దూరు మండలం లోని జిన్నూరు కోపరేటివ్ సొసైటీ కి రాష్ట్ర స్థాయి అత్యుత్తమ అవార్డు లభించింది. విజయవాడ సమీపంలోని నాగార్జున యూనివర్సిటీలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అడిషనల్ రిజిస్టర్ బి రాజశేఖర్ చేతుల మీదుగా జిన్నూరు కోపరేటివ్ చైర్మన్ దేవళ్ళ ప్రసాద్, సొసైటీ కార్యదర్శి రామకృష్ణ ఉత్తమ అవార్డును రూ. 25వేలు చెక్కును అందుకున్నారు. సొసైటీలో డిపాజిట్లు సేకరించడం ఎరువులు పురుగుల మందుల వ్యాపారంనడపటం లాకర్ల సదుపాయం, ఏసీ ఫంక్షన్ హాల్ సదుపాయం,మహిళలకు సంక్రాంతి రుణాలు అందజేయడం రైతులకు వ్యవసాయ రుణాలు. బంగారంపై రుణాలు ఇవ్వడమే కాకుండా సొసైటీ లావాదేవీలను పెద్ద ఎత్తున నిర్వహించడం సొసైటీ లావాదేవీలు ఆన్ లైన్ లో అందించడం వంటి సేవలతో సొసైటీ రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ దేవుళ్ళ ప్రసాద్ మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని రైతులు ప్రజల సహకారం సిబ్బంది అందించే చక్కటి సేవల వలన అవార్డు వచ్చిందన్నారు. అవార్డు రావటంతో సొసైటీ పాలకవర్గం సిబ్బంది బాధ్యత మరింత పెరిగిందన్నారు. సొసైటీని మరింత అభివృద్ధి చేసి ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేస్తామని దేవళ్ళ ప్రసాద్ పేర్కొన్నారు.సొసైటీ డైరెక్టర్లు చొప్పల రాజమణి దొమ్మేటి రాంప్రసాద్ పాల్గొన్నారు. జిన్నూరు సొసైటీ ఉత్తమ అవార్డు పొందడం పట్ల రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిన్నూరు పరిసర ప్రాంతాల ప్రజాప్రతినిధులు అధికారులు హర్షం వ్యక్తం చేశారు సొసైటీ పాలకవర్గాన్ని సిబ్బందిని అభినందించారు.

# గంజాయి అక్రమ రవాణా పై ఉక్కుపాదం-పోలీసుల.





**డిసెంబర్..28( ప్రజాజ్యోతి/ జీలుగుమిల్లి) :** జీలుగుమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు సమర్థవంతంగా దాడి చేసి. 10.150 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.ఈ రోజు అనగా 28-12-2025 ఉదయం సుమారు 11.00 గంటలకు, జీలుగుమిల్లి ఎస్సై క్రాంతి కుమార్,తమ సిబ్బందితో కలిసి జంగారెడ్డిగూడెం-అశ్వారావుపేట జాతీయ రహదారి %చీఎ-516ణ% పై వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, ఒక మోటార్ సైకిల్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించారు. అనుమానం కలిగి వారిని నిలిపివేసి మధ్యావర్తుల సమక్షం లో తనిఖీ చేయగా, మోటార్ సైకిల్ సీటు లోపల గంజాయి దాచినట్లు గుర్తించారు.

పట్టుబడిన నిందితులు.

1. రాజ్పుత్ కమల్ సింగ్ (67 సం.) ఎల్చిపూర్ గ్రామం, కామారెడ్డి జిల్లా, తెలంగాణ
2. ఆకుల వంశీకృష్ణ (29 సం.) – గొట్టిముక్కల గ్రామం, దోమకొండ మండలం, కామారెడ్డి జిల్లా, తెలంగాణ

విచారణలో, వారు ఒడిశా బోర్డర్ పరిసర ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసి, కామారెడ్డి వైపు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు వెల్లడైంది. తూకం వేయగా మొత్తం 10.750 కిలోల గంజాయి ఉండగా, ప్యాకింగ్ అనంతరం 10.150 కిలోల గంజాయిను స్వాధీనం చేసుకున్నారు. హీరో గ్లామర్ మోటార్ సైకిల్ (%ు+17గా1355) రెండు మొబైల్ ఫోన్లునిందితులపై ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ - 1985 ప్రకారం కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. గంజాయి అక్రమ రవాణా అడ్డుకున్నందుకు పోలవరం డిఎస్పి వెంకటేశ్వరరావు సీఐ బి. వెంకటేశ్వరరావు , ఎస్సై వి. క్రాంతి కుమార్ గ మరియు సిబ్బందిని ఏలూరు జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు ఇలాంటి చర్యలు మరింత బలోపేతం చేయాలని సూచించారు.

# రాయచోటిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**రాయచోటి డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :** 141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అన్నమయ్య జిల్లా డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి జెండా ఎగురవేశారు. అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి మన్సుర్ ఆలీ ఖాన్,కిసాన్ కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దుగ్గనపల్లి సురేంద్రారెడ్డి మాట్లాడుతు దేశంలో ప్రజాస్వామ్యం బతికి ఉందంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ పుట్టిందని పేర్కొన్నారు .జాతీయోద్యమంలో స్వాతంత్ర్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించి దేశాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ ముందుందని వారు తెలిపారు. 2004లో సోనియా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక మంది మేధావులతో సంప్రదించి గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థ పెంచడానికి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని తెలిపారు.అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తీసుకురావడానికి వైఎస్ షర్మిలా రెడ్డి, డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ నాయకత్వంలో ప్రతి కార్యకర్త సైనికుడుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిసీసీ చీఫ్ సెక్రటరీ అమీర్, రాయచోటి పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్, జిల్లా ఉపాధ్యక్షులు దర్బార్ బాషా, యాహియా, మీయాజాన్, నూరుల్లా, సేవాదళ్ అమీర్ బాషా, ఇర్షాద్ ఆలీ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా మరియు రాయచోటి జిల్లా కేంద్రంగా యథావిధిగా కొనసాగేందుకు కృషి చేస్తాం

### రాయచోటి ఐటిడిపి నాయకులు

### నాగభూషణ్ రెడ్డి, కసినేని మహేంద్ర నాయుడు



**రాయచోటి డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :** 1.ఇప్పటికే మంత్రి రాంప్రసాద్ రెడ్డి సీఎం చంద్రబాబు గారితో , సబ్ - కమిటీకి స్థానిక పరిస్థితుల గురించి వివరించారు.2.నియోజకవర్గ ప్రజల మనోభావాలను, అభివృద్ధిని మనసులో పెట్టుకొని తుది నిర్ణయం ఇవ్వాలని మంత్రి లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్లాము - టీడీపీ మండల కో కన్వీనర్ కసినేని మహేంద్ర నాయుడు.

3. మంత్రి నారా లోకేష్ దగ్గర నుంచి సానుకూల స్పందన వచ్చినది, కావున ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దు, పార్టీ కార్యకర్తలు శాంతియుతంగా ఉండాలని కోరుతున్నాం .4. అన్నమయ్య జిల్లా %ఎ% రాయచోటి జిల్లా కేంద్రంలో వస్తున్న అసత్య ప్రచారాలను నియోజకవర్గ ప్రజలు తిప్పి కొట్టాలని నాగభూషణ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిపి మండల అధ్యక్షుడు రామ్మోహన్, ఆముదాల రామయ్య, ధన, శ్రీహరి నాయుడు, గణేష్, బూత్ కన్వీనర్లు పేయాల మల్లికార్జున, మాధవరం గ్రామ టీడీపీ నాయకులు కాసినేని వీరమల్లు నాయుడు,ముడి మనోహర్ నాయుడు, కసినేనీ ఉమేష్ చంద్ర నాయుడు, టీడీపీ మాధవరం గ్రామ కార్యనిర్వహణ కార్యదర్శి సునీల్ రాయల్, ఐటిడిపి బాబు, కసినేని నాగేంద్ర నాయుడు పాల్గొన్నారు.

# బ్రహ్మసముద్రం ఉపాధ్యాయ జట్టుకు ఘన సన్మానం.

### ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్.

### త్వరలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక.




**కళ్యాణదుర్గం : డిసెంబర్ 28,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన లియిప్ క్రికెట్ పోటీలలో జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి సత్తా చాటిన బ్రహ్మసముద్రం ఉపాధ్యాయ జట్టును నేడు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు.స్థానిక ఇన్ఫినిటీ చారిటబుల్ కార్యాలయంలో జరిగిన ఈ ఘన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుందుర్పి ఎంఈఓ.తిప్పేస్వామి,మరియు ఉపాధ్యాయులు అశోక్ కుమార్,హాజరయ్యారు.ఈ సందర్భంగా విజేతలకు మెమెంటోలు మరియు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.విజయకేతనం ఎగురవేసిన జట్టు కెప్టెన్ ఎంబి.హరి క్రిష్ణ నాయకత్వంలో జట్టు సభ్యులు సమష్టి కృషితో ఆడి జిల్లా స్థాయి టైటిల్ ను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా పలవురు మాట్లాడుతూ,బోధనతో పాటు క్రీడల్లోనూ ఉపాధ్యాయులు రాణించడం గర్వకారణమని,ఇది విద్యార్థులకు కూడా స్ఫూర్తిదాయకమని కొనియాడారు ఈ క్రమంలో సత్కారం పొందిన జట్టు సభ్యులు వివరాలు మేరకు ఎంబి.హరి క్రిష్ణ కెప్టెన్, కె.మహేష్ కుమార్ వైస్ కెప్టెన్,?జగదీశ్ కుమార్, జె.రామాంజినేయులు,రరఘునాథ్,కె.విజయ్ కుమార్,శశి కుమార్,ఎన్.రాజశేఖర్ ?విశ్వనాథ్, హస్సేన్ సాహెబ్,చంద్ర శశేఖర్,ఎం ప్రవీణ్ కుమార్,కార్తిక్,వై.చంద్ర శేఖర్, చంద్రమౌళి.వీరు రాష్ట్రస్థాయికి ప్రయాణం?జిల్లా స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబరిచిన బ్రహ్మసముద్రం జట్టు త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైంది.కావున రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని అతిథులు ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమ ంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సురేష్ కుమార్,సభ్యులు తిప్పేస్వామి,లక్ష్మన్న,ఆది ఆంధ్ర తిప్పేస్వామి,మురళి,అజయ్,మరియు మిత్రులు శివలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# గోడౌన్లో అగ్నిప్రమాదం




**ఎమ్మిగనూరు డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి ):** స్థానిక పట్టణంలో టీబీపీ కాలనీలో ప్రమాదవశాత్తు దూది పరుపుల గోడౌన్లో అగ్ని ప్రమాదం జరిగింది.బాషా అనే వ్యక్తి తన ఇంటి పక్కనే ఓ చిన్న గోడౌన్ ఏర్పాటు చేసుకొన్నాడు. పత్తి మిల్లుల నుంచి దూది కొనుగోలు చేసి, దూది పరుపులు తయారు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇవాళ గోడౌన్ మూసివేసి, ఇంటికి వెళ్లిన 10 నిమిషాల్లోనే అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంతో రూ.2 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు.

# చింతకొమ్మదిన్నెలో దొంగతనాల నివారణపై అవగాహన కార్యక్రమం

### ప్రత్యేక చర్యలు -సి.కె. సి.ఐ బాలమద్దిలేటి



**చింతకొమ్మదిన్నె, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు దొంగతనాలను అరికట్టే దిశగా చింతకొమ్మదిన్నె పోలీసులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా చింతకొమ్మదిన్నె సి.ఐ బాలమద్దిలేటి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలను చోరీల నివారణపై చైతన్యపరుస్తున్నారు.ఆదివారం సాయంత్రం సి.కె. దిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర గేటెడ్ కమ్యూనిటీ ఆవరణలో స్థానికుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సి.ఐ బాలమద్దిలేటి మాట్లాడుతూ,ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో సమీప పోలీస్ స్టేషన్‌కు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని సూచించారు. అలా సమాచారం అందితే, పోలీసుల ద్వారా ఇంటిపై నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.బంగారు, వెండి తదితర విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవడం ద్వారా దొంగతనాలకు అవకాశం తగ్గుతుందన్నారు. ఇతర ప్రాంతాలకు ప్రయాణించే సమయంలో పోలీస్ శాఖ ఉచితంగా అందిస్తున్న ఎల్.హెచ్.ఎం.ఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మహిళలు బహిరంగ ప్రదేశాల్లో ప్రయాణించే సమయంలో బంగారు ఆభరణాలు స్పష్టంగా కనిపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విడదీయొద్దు

## మదనపల్లె వద్దు రాయచోటి జిల్లా కేంద్రంగా వుంచాలి లేదంటే కడప జిల్లాలో కలపాలి

### మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి




**రాయచోటి డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :** టీడీపీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి నిన్న సోషల్ మీడియాలో అన్నమయ్య జిల్లాను పూర్తిగా రద్దు చేస్తూ వచ్చిన కథనాలపై వచ్చిన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాను వుంచాలని లేని పక్షంలో రాయచోటి నియోజకవర్గము కడప జిల్లాలో కలపాలని మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి డిమాండ్ చేశారు, భౌగోళికంగా రాయచోటి నియోజక వర్గము కడప జిల్లా కేంద్రానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో ఉంది అని, మదనపల్లె జిల్లా కేంద్రానికి పోవాలి అంటే 100 కిలోమీ టర్ల దూరం ప్రయాణించాలని ఆయన తెలిపారు, రైల్వే కోడూరు నియోజక వర్గ ప్రజల అభీష్టం మేరకు వారిని తిరుపతి జిల్లాలో కలపడం వలన వాళ్ళు సంతోషంగా ఉన్నారు అని, రాజంపేట నియోజక ప్రజల అభీష్టం మేరకు వాళ్లను కడప జిల్లాలో కలపడంతో వాళ్ళు సంతోషంగా ఉన్నారని, మదనపల్లె జిల్లా కేంద్రం చేయడంతో పీలేరు, తంబళ్లప ల్లె,పుంగనూరు నియోజక ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారు అని ఇపుడు రాయచోటి నియోజక వర్గ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు అని, మా నియోజక వర్గ ప్రజల అభీష్టం మేరకు అన్నమయ్య జిల్లాను ఉంచాలని లేని పక్షంలో రాయచోటి నియోజక వర్గాని కడప జిల్లాలో కలపాలని ప్రియతమా ముఖ్యమంత్రి వర్యులు చంద్ర బాబు నాయుడు గారి దృష్టికి యువ నాయకులు, మంత్రివర్యులు నారా లోకేష్ గారి దృష్టికి ఈ విషయం తీసుకొని వెళ్ళి అన్నమయ్య జిల్లా వుంచడానికి కృషి చేస్తాను అని లేని పక్షంలో రాయచోటి నీ కడప జిల్లాలో కలపడానికి కృషి చేస్తాను అని ఆయన తెలియచేశారు.

## రాయచోటిని జిల్లా కేంద్రం కొనసాగించాలంటూ రాయచోటి పట్టణంలో భారీ నిరసన

### ర్యాలీకి సంఘీభావం తెలిపిన టిడిపి నాయకులు

### మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మరియు మౌర్యా రెడ్డి







**రాయచోటి డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :** ఆదివారం రోజు మధ్యాహ్నం జరిగిన రాయచోటి జిల్లా కేంద్రం కొనసాగించాలంటూ రాయచోటి పట్టణంలో భారీ నిరసన ర్యాలీకి సంఘీభావం తెలిపి,ర్యాలీలో పాల్గొన్న నియోజకవర్గ టిడిపి నాయకులు డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మరియు మౌర్యా రెడ్డి శివాలయం కూడలి నుంచి కర్నూల్- చిత్తూరు జాతీయ రహదారిపై నేతాజీ కూడలి వరకు కొనసాగిన ర్యాలీ... ర్యాలీకి తరలివచ్చిన జేఏసీ, రాజకీయ, ఎన్జీవోస్, ఉపాధ్యాయ, యువజన సంఘాలు.. మదనపల్లి వద్దు రాయచోటి ముద్దు అనే నినాదాలతో మార్మోగిన రాయచోటి పట్టణం.. సీఎం చంద్రబాబు ఇచ్చిన ఆమెని నిలబెట్టి రాయచోటిని జిల్లా కేంద్రంలో కొనసాగించాలంటూ ఆందోళనకారుల డిమాండ్... ప్రభుత్వం పునరాలోచించే వరకు ఆందోళనలను కొనసాగిస్తామంటూ నినాదాలు చేసిన రాయచోటి నియోజకవర్గ జేఏసీ కమిటీ సభ్యులు మరియు వివిధ సంఘాల నాయకులు.

## రాయచోటి పట్టణంలో భారీ నిరసన ర్యాలీకి సంఘీభావం

### జనసేన నేత మయాన మహమ్మద్ అలీ పఠాన్




**రాయచోటి డిసెంబర్ 28,(ప్రజా జ్యోతి)...** అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రాన్ని మదనపల్లికి ఆ కలుపుతున్న సోషల్ మీడియాలో వస్తున్న వార్తలకుఆదివారం మధ్యాహ్నం రాయచోటి జిల్లా కేంద్రం కొనసాగించాలంటూ రాయచోటి పట్టణంలో భారీ నిరసన ర్యాలీకి సంఘీభావం తెలిపి,ర్యాలీలో పాల్గొన్న నియోజకవర్గ జనసేన పార్టీ పి. ఓ. సి మయాన మహమ్మద్ అలీ పఠాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023లో ఆగస్టులో ప్రతిపాదన చేసిన అన్నమయ్య జిల్లాను , మదనపల్లిలో కలపడం రాయచోటి నియోజకవర్గం వాసులకు ఇబ్బందికరంగా ఉంటుంది, రాజంపేటను, కోడూరును , రాయచోటిని మూడు ముక్కలు చేయడం చాలా బాధాకరం రాయచోటి నీ కేంద్రంగా కొనసాగించాలని జనసేన పార్టీ తరఫున భారీగా ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు, కూటమి కార్యకర్తల్లో, విజయవంతం చేయడం జరిగింది.

### వెనుకబడిన ప్రాంతంలో భాగంగా ఏర్పడిన రాయచోటి జిల్లా కేంద్రాన్ని విభజించొద్దు..రద్దు చేయొద్దు

### 2022ఏప్రిల్ 4న ఏర్పడిన అన్నమయ్య జిల్లానుయథాతథంగాకొనసాగించాల్సిందే

### ప్రజల మనోభావాలకు విరుద్ధంగా నిర?యాలు తీసుకుంటే తగిన గుణపాఠం తప్పదు

### వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి హెచ్చరిక




**రాయచోటి డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విడదీయొద్దు, రద్దు చేయొద్దు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి స్పష్టమైన హెచ్చరిక చేశారు. ప్రజల ఆకాంక్షలు, భావోద్వేగాలకు వ్యతిరేకంగా నిర?యాలు తీసుకునేవారెవరైనా చరిత్ర హీనులవుతారన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన అన్నమయ్య జిల్లాను మొదట విభజించి, ఇప్పుడు పూర్తిగా రద్దు చేయాలనే కుట్రలకు పాల్పడటం దుర్మార్గమైన ఆలోచనగా ఆయన అభివ రించారు. 17 ఏళ్ల పాటు ముఖ్యమంత్రి గా పనిచేసిన చంద్ర బాబు నాయుడు ఈ ప్రాంతానికి ఏ చిన్నపాటి మేలు చేయలేదని, అలాంటి వ్యక్తి ఇప్పుడు సాధించుకున్న జిల్లాకే మంగళం పాడాలని చూస్తుండటం అన్యాయ మన్నారు. 2022 ఏప్రిల్ 4 న ఏర్పడిన అన్నమయ్య జిల్లాను యధాతధంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. రాయచోటి ప్రాంతానికి అభివృద్ధి జరిగిందంటే అది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనూ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనూ మాత్రమేనని స్పష్టం చేశారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ అన్నమయ్య జిల్లా కేంద్రం ఏర్పడిన అనతి కాలంలోనే రాయచోటి పట్టణం గణనీయం గా అభివృద్ధి చెందిందని, మూడవ గ్రేడ్ మున్సిపాలిటీని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయడం వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ ఘనతేనని గుర్తు చేశారు. రాయచోటి జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సౌకర్యవంత మైన భవనాలును అనతి కాలంలోనే సమకూర్చడంతో అటు ప్రజలకు,ఇటు పనిచేసే అధికారులకు, సిబ్బందికి ఆ భవనాలు సౌకర్యవంతంగా ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రమైన రాయచోటిలో మంచి జరుగుతున్న దశలో రాజకీయ కక్షలు, దురుద్దేశాలతో జిల్లా కేంద్రాన్ని లేకుండా చేయాలను కోవడం , జరిగిన మంచిని విచ్ఛిన్నం చేస్తుండడం ప్రజలను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోందన్నారు. ఈ నిర?యాలతో తాము నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని, ప్రజల సహనాన్ని పరీక్షించొద్దని ఆయన హెచ్చరించారు. 2022 ఏప్రిల్ 4 న ఏర్పడిన అన్నమయ్య జిల్లా ను యధాతధంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక ప్రక్క గూడూరు వాళ్ళు రాజకీయ పరంగా ఒత్తిడి చేసి, వాళ్ళ కోరికను నెరవేర్చు కున్నారన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో వాళ్ళ సౌలభ్యంగా, అనుకూలంగా చేసుకోగలిగారన్నారు. రాయచోటి ప్రజల మనోభావాలను, ఆకాంక్షలును పూర్తిగా విస్మరించడం ఘోర అన్యాయమన్నారు. రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లె, సుండుపల్లె మండలాలను రాజంపేట రెవెన్యూ డివిజన్‌లో చేర్చి, ఆ ప్రాంతాలను కడప జిల్లాలో చేర్చారన్నారు. వాటికి ఆనుకుని ఉన్న రాయచోటి నియోజకవర్గాన్ని మదనపల్లెకు కలపడం చూస్తే పాలకులకు కనీస విచక్షణ కూడా లేదనిపిస్తోందని, రాజకీయ కక్షతో చేస్తున్నారని మండిపడ్డారు. మళ్లీ కొంతమంది డ్రామాలు ఆడుచున్నారన్నారు.జిల్లా విభిన్నానికి వ్యతిరేకంగా మాట్లాడిన బీసీ నాయకులపై దాడులు జరగడం ప్రజాస్వామ్యంపై దాడేనని, వీటన్నింటినీ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. మంచితనంతో , కష్టంతో, ఓపికతో రాయచోటి ప్రాంతంలో తాము ఎన్నో మంచి పనులు , అభివృద్ధి పనులు సాధించామని, కానీ ఈ రోజు వాటిని విధ్వంసం చేస్తున్నారని ఆయన ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ డ్రామాలతో నిజాన్ని దాచలేరని, అవసరమైతే పోరాటాలను మరింత ఉధ ృతం చేసి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఆ రోజు రాష్ట్రాన్ని మూడు రాజధానులు చేస్తామంటే ఎన్నో మాట్లాడిన మీరు ఈ రోజు ప్రజల కళ్లముందే అన్నమయ్య జిల్లాను విభిన్నం చేస్తుండడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటీషర్ల పాలన నుంచి కూడా 1800 సంవత్సరంలో ఏర్పడిన జిల్లాలు ఎక్కడా రద్దు కాలేదని , అన్నమయ్య జిల్లా విచ్ఛిన్నం పై కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర?యంపై తీవ్ర మనోవేదనకు, వరి?ంచలేని బాధకు గురి చేస్తోందన్నారు. జిల్లాల పునర్విభజనపై ఆదివారమే నిర?యం తీసుకోనున్న నేపథ్యంలో, మరోసారి గట్టిగా ప్రశ్నిస్తున్నామని చెప్పారు. 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన అన్నమయ్య జిల్లాను యథాతథంగా కొనసాగించాల్సిందే అని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## పల్లె పండుగ 2.0 మరియు సాస్కి నిధులతో నియోజకవర్గంలోనే ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తాం

### టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

### శ్రీ దేవరాయ నల్లగంగమ్మ తల్లి నూతన చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి..మౌర్యా రెడ్డి






**సంబేపల్లి డిసెంబర్ 28 ప్రజా జ్యోతి ...** సంబేపల్లి మండలంలోని శ్రీ శ్రీ దేవరాయ నల్ల గంగమ్మ తల్లి దేవస్థానం నందు జరిగిన నూతన చైర్మన్ కునాసి సుబ్బరాజు యాదవ్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని అలాగే కేంద్ర ప్రభుత్వ సహకారంతో 1.90 లక్షల రూపాయల నిధులతో అమ్మవారి దగ్గరికి నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడు డాక్టర్.లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మరియు టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన ప్రతి నాయకుడు కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు మరియు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మండల%ఁ% పట్టణ టిడిపి అధ్యక్షులు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు భూత్ ఇంచార్జ్ లు కార్యకర్తలు పాల్గొని ఘన స్వాగతం పలికారు.

## అన్నమయ్య జిల్లా కేంద్రం విషయంలో రాయచోటి ప్రజల ఆగ్రహం

### రాముడు యువసేన అధ్యక్షులు మద్దిరాల అనిల్ కుమార్,లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి హైవేపై ధర్నా.

### మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఈ అంశంపై ముఖ్యమంత్రి గారితో ప్రత్యేకంగా చర్చిస్తున్నారు



**రాయచోటి డిసెంబర్ 28 ప్రజా జ్యోతి ..** రాయచోటిను మదనపల్లిలో విలీనం చేస్తారన్న వదంతులకు వ్యతిరేకంగా, రాముడు యువసేన అధ్యక్షులు మద్దిరాల అనిల్ కుమార్, లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి హైవేపై ధర్నా చేప ట్టారు. ఈ ధర్నా కారణంగా గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాహనాల రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. గత మూడు సంవత్సరాలుగా రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంగా కొనసాగుతుండగా,గత రెండు రోజులుగా సామాజిక మాధ్యమాల్లో రాయచోటిని మదనపల్లిలో విలీనం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని నాయకులు తెలిపారు. ఈ తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు స్పష్టం చేశారు. రాయచోటి ప్రజలకు ఇలాంటి మార్పుల పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ సమ్మతి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంపై తమకు నమ్మకం ఉందని, వదంతులను పక్కనబెట్టి రాయచోటిని యథావిధిగా అన్నమయ్య జిల్లా ప్రధాన కేంద్రంగానే కొనసాగింపజేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.అదే విధంగా, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు కూడా ఈ అంశంపై ముఖ్యమంత్రి గారితో ప్రత్యేకంగా చర్చించి, రాయచోటి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చర్యలు తీసుకునేలా క ృషి చేస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు.

## భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సమావేశంలో పాల్గొన్నఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి




**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 28 ప్రజా జ్యోతి ...** అన్నమయ్య జిల్లా మదనపల్లె నియోజకవర్గం లో ఈరోజు భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి మాట్లాడుతూ రైతులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది రైతుల గురించి రైతే రాజు రాజ్యానికి అధికారులు ఒకవైపున పాలకులు వైగవైపున ప్రగడపా సంతాపాలు తెలియజేస్తారే కానీ రైతు కుటుంబం నుంచి పోయిన వారే ఐఏఎస్ ఐపీఎస్ గ్రామస్థాయి నాయకునికారించి ప్రధాన మంత్రి కి దాకా ఉన్నారే కానీ మన తల్లిదండ్రులు ఏ విధంగా కష్టపడి మనమలను ఈ స్టేజికి చచ్చినారు అని ఆలోచన ఒక అధికారికి లేదు ఒక నాయకునికి లేదు ఇప్పటికైనా మేము రైతు సంఘం ఒకటే తెలియజేస్తున్నాం రైతు కష్టపడి ఎండనక గాలి అనకా కష్టం చేసి అందరికీ అన్నం పెట్టే రైతునే మరిచిపోతున్నారు మీరే మీ ఆత్మకు పరిశీలన చేసుకోవాలని మేము రైతు సంఘం డిమాండ్ చేస్తూ ఈ సమావేశంలో ఆయన ప్రశ్నించారు

# ఆత్మకూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఆనం.







**ఆత్మకూరు డిసెంబర్ 28,ప్రజా జ్యోతి న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో పంచాయతీరాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల ద్వారా సుమారుగా 144 కోట్ల 50 లక్షల రూపాయలతో అభివ ృద్ధి పనులు చేపట్టాం..జీవన్ మిషన్ ద్వారా ఆత్మకూరు మండలం లో 19 కోట్లతో 76 పనులకు ప్రారంభించాం..కొన్ని టెండరు ప్రక్రియ సాగుతున్నది.. అదేవిధంగా ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలో 336 పనులకు 65 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగింది. రాష్ట్రంలో ఒక కోటి 40 లక్షల రూపాయల నిధులు కొరత ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వడ్డీలు చెల్లిస్తూ అభివ ృద్ధి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు..ఆదివారం ఆత్మకూరు మండలం వాసిలి గ్రామంలో జాతీయ రహదారి నుంచి వాసిలి గ్రామం వరకు సుమారు 49 లక్షల రూపాయలతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్మించ తల పెట్టిన సిసి రోడ్లకు శంకుస్థాపన మరియు పూర్తయిన రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు..అనంతరం మంత్రి ఆనం మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సుమారుగా ఐదు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు ద్వారా చివరి ఆయకట్టు భూములుకూడా వ్యవసాయ ఆమోదయోగ్యం పొందడం హర్షనీయమన్నారు. రాష్ట్రంలో అనేక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు వ్యవసాయంలో అంతరాగేమన్నారు. మరికొన్ని నూతన పథకాలను కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు.వాగ్దానాల మేరకు అభివ ృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందజేస్తున్నదన్నారు. ఈనెల 31 తారీఖున పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇంటింటికి మూడు గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని అదనంగా నూతన గ్యాస్ కనెక్షన్ 200 ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో 761 పనులకు 50కోట్ల 72 లక్షల రూపాయలతో వివిధ అభివ ృద్ధి పనులకు నియోజకవర్గ పరిధిలో శ్రీకారం చుట్టి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 9 బి .టీ రోడ్లు 47 కిలోమీటర్ల మేర ఏర్పాటుకు చేయుటకు 26 కోట్ల 90 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాసిలి ఎస్సీ కాలనీలో 69లక్షల 30 వేల రూపాయలతో త్రాగునీటి పథకాన్ని ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. మండల పరిధిలో జలజీవన్ మిషన్ కింద 76 పనులకు 19 కోట్ల రూపాయలతో టెండర్ల ప్రక్రియ పూర్తి అయిందని నియోజకవర్గ పరిధిలో 336 పనులకు 6588 లక్షల రూపాయలతో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పావని, మండల రెవెన్యూ అధికారి మండల అభివ ృద్ధి అధికారి పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# పంచాయతీలకు ప్రత్యేక నిధులు

**కై లాస్‌నగర్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ని ధులతో పాటు సీఎం ప్రకటించిన ప్రత్యేక నిధుల ద్వారా గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించడం, మౌలిక సౌకర్యాల కల్పనకు ఉపకరించనున్నట్లుగా పలువురు కొత్త సర్పంచులు చెబుతున్నారు. తద్వారా ప్రజలకిచ్చిన హామీలునేరవేర్చే అవకాశం లభించనుందనే అభిప్రాయాన్ని వారు వ్యక్తంచేస్తున్నారు.

**వేధిస్తున్న నిధుల కొరత..**

గ్రామ పంచాయతీలను ప్రస్తుతం నిధుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వాటికి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం (ఎఫ్‌ఎఫ్‌సీ), రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్‌ఎఫ్‌సీ) నిధుల విడుదల సుమారు రెండేళ్లుగా నిలిచిపోయింది. దీంతో పంచాయతీ ఖజానాలో కాసుల్లేక కటకట నెలకొంది. తద్వారా గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేని దుస్థితి. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణకు సైతం పంచాయతీ కార్యదర్శులు తిప్పలు పడాల్సిన పరిస్థితి. ఇక ట్రాక్టర్ల నిర్వహణ పూర్తిగా లోపించింది. ఈఎంఐలు కట్టలేని, డీజిల్ సైతం కొనలేని పరిస్థితి. ఇలా అవస్థల నడుమ సాగుతున్న పంచాయతీలకు నూతన పాలకవర్గాలు రావడంతో పెండింగ్‌లోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలకానున్నాయనే ఆలోచన ఆనందాన్ని కలిగిస్తోంది.

**పాలకవర్గాల్లో ఆశలు..**

మేజర్ పంచాయతీకి రూ. 10లక్షలు, చిన్న పంచాయతీలకు రూ. 5లక్షలను స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) కింద అందిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 473 గ్రామ పంచాయతీలున్నాయి. ఇందులో బేల, బోథ్, ఇంద్రవెల్లి, ఇచ్చోడ, ఉట్నూర్ వంటి ఐదు మే జర్ పంచాయతీలున్నాయి. వీటికి తోడు మండల కేంద్రాల్లోని గ్రామ పంచాయతీలను సైతం మేజర్ పంచాయతీలుగా పరిగణించవచ్చు. ఈ లెక్కన 20 మండల కేంద్రాలు, ఐదు మేజర్ పంచాయతీలు కలిపి 25 వరకు పెద్ద పంచాయతీలున్నాయి. వీటికి రూ. 10లక్షల చొప్పున రూ. 2.50 కోట్ల నిధులు విడుదలయ్యే అవకాశముంది. మిగతా 448 గ్రామ పంచాయతీలు చిన్న పంచాయతీలే.



ఇందులో 228 గ్రామ పంచాయతీలు కొత్తగా ఏర్పడ్డవే. వీటికి ఎలాంటి ఆదాయ వనరుల్లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. మౌలిక సౌకర్యాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటికి రూ. 5లక్షల చొప్పున ఇస్తామనే సీఎం ప్రకటనతో అక్కడి పాలకవర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. వీటికి గాను జిల్లావ్యాప్తంగా రూ. 22.40 కోట్ల నిధులు విడుదలయ్యే అవకాశముంది. దీంతో పంచాయతీలకు అదనపు ఆర్థిక భరోసా కలిగి సమస్యల పరిష్కారానికి అవకాశముంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ప్రత్యేక నిధుల విడుదలతో పంచాయతీల ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుందని నూతనంగా ఎన్నికై న సర్పంచ్‌లు, వార్డు సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న నిధులు కూడా విడుదలయ్యేలా చూడాలని కోరుతున్నారు.

**జిల్లాలో**

గ్రామ పంచాయతీలు 473
మేజర్ గ్రామ పంచాయతీలు 05
మండల కేంద్రాలు 20
చిన్న గ్రామ పంచాయతీలు 448

ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం.. ఇందుకోసం చిన్న గ్రామాలకు రూ. 5లక్షలు, మేజర్ గ్రామ పంచాయతీలకు రూ. 10లక్షలను సీఎం నిధుల నుంచి నేరుగా పంచాయతీలకే అందిస్తా.. ప్రజలకిచ్చిన హామీలు నేరవేర్చి గ్రామాలను అభివృద్ధి చేసుకోండి.. ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 24న నారాయణపేట జిల్లా కోస్గిలో నిర్వహించిన నూతన సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో చేసిన ప్రకటన. దీనిపై నూతన పంచాయతీ పాలకవర్గాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. నిధుల లేమితో సతమతమవుతున్న జీపీల్లోని సమస్యల పరిష్కారానికి కొంత వెసులుబాటు కలగనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## బొగ్గు బ్లాకులపై కార్మిక సంఘాల పోరు

**గోదావరిఖని(రామగుండం):** బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై కార్మిక సంఘాల పోరాటం ఉధృతమైంది. సింగరేణిలోని మణుగూరు ప్రకాశం ఖని ఓసీ డిప్‌సైడ్ బ్లాక్‌ను టెండర్ ద్వారా కేటాయింపు బిడ్ ప్రకటించడంతో కార్మిక సంఘాలు తమ ఆందోళనను తీవ్రత రం చేశాయి. ప్రస్తుతం గనిలోని బొగ్గు నిల్వలు మరో ఆరేళ్లు మాత్రమే ఉండటం, పీకేఓసీ డిప్‌సైడ్ సింగరేణికి రాకపోతే ఏరియా మొత్తం మూతపడే పరిస్థితి ఏర్పడింది. ఈక్రమంలో గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీతో పాటు జాతీయ కార్మిక సంఘాలైన బీఎంఎస్, హెచ్‌ఎంఎస్, సీఐటీయూ యూనియన్లు ఆందోళనకు శ్రీకారం చుట్టాయి. ఈక్రమంలో ఈకోల్‌బ్లాక్‌కు రెండు సంస్థలు టెండర్లు వేశాయి. వీటిలో సింగరేణి సంస్థ, తెలంగాణా పవర్ జనరేషన్ కార్పొరేషన్ సంస్థలున్నాయి. కాగా, పీకేఓసీపీలో బొగ్గుపైన ఉన్న ఓబీ వెలికితీసి సింగరేణి సంస్థకే అన్ని అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని, సింగరేణికే ఈఓసీపీని కేటాయించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈసారి బిడ్‌లో రెండు సంస్థలు టెండర్ వేయడంతో వేలంపాట ద్వారా కేటాయింపులను కేంద్రం చేయనున్నట్లు తెలుస్తోంది. పీకేఓసీపీ గనిలో వేరే సంస్థలు టెండర్ దక్కించుకుంటే ఒక్క బొగ్గు పెళ్ల కూడా తీసేందుకు ఒప్పుకోబోమని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. మణుగూరు పీకేఓసీపీలో ఓబీ వెలికితీస్తే ఆ మట్టి పోసేందుకు స్థలం లేదని, అదే సింగరేణికి టెండర్ కేటాయిస్తే సొంత స్థలంలోనే ఓబీ మట్టి డంప్‌చేసే అవకాశం ఉందని పేర్కొంటున్నాయి. అయినా వేరే సంస్థలు వస్తే తాము ఊరుకోబోమని దీర్ఘకాలిక ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేస్తున్నాయి.


## “అన్నమయ్య జిల్లా --రాయచోటి జిల్లా కేంద్రం” ప్రజల హక్కు!

యండి పిస్ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపల్లి శేఖర్ మాదిగ దళ పోరాట సమితి



**రాయచోటి డిసెంబర్ 28 ప్రజా జ్యోతి ..** అన్నమయ్య జిల్లాను రద్దు చేయాలనే, రాయచోటిని జిల్లా కేంద్రంగా తొలగించాలనే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం.లక్షలాది ప్రజల ఆశలు, సంవత్సరాల పోరాట ఫలితంగా ఏర్పడిన జిల్లాను ఇలా రాజకీయ ప్రయోజనాల కోసం తుడిచిపెట్టే ప్రయత్నాలను(యండి పిస్)మాదిగ దళ పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తోంది.రాయచోటి జిల్లా కేంద్రం కావడం ఎవరి దయ వల్ల కాదు ఇది ప్రజల హక్కుఇది రాజ్యాంగబద్ధమైన నిరయం అన్నమయ్య జిల్లాను కాపాడే పోరాటంలో ముందు వరుసలో ఉంటుంది.ప్రజల తరఫున అవసరమైతే రోడ్డెక్కుతాం న్యాయపోరాటానికి సిద్ధం! జై బీమ్ జై బీమ్ జై మాదిగ

## పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం



**నార్నూర్ :** పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాజీ కాంబ్లే అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని జాతీయ సేవా పథకం వాలంటరీలు మహాగావ్ పంచాయతీ పరిధిలోని శేకుగూడ గ్రామం గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల పరిసర ప్రాంతంలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం శీతాకాలం శిబిరంలో భాగంగా వారం రోజులపాటు శేకుగూడ గ్రామంలో రోజువారి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానికుల సహకారంతో వాలంటరీల ద్వారా పలు కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెస్రం భీంభాయి, కళాశాల ప్రిన్సిపాల్ వెంకట కేశవులు, అధ్యాపకులు వెంకటరమణ, జలంధర్, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో గ్రూప్ రాజకీయాలు.. తాండూర్‌లో వేరువేరుగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తాండూర్ :** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తాండూర్ మండలంలో రెండు చోట్ల వేరువేరుగా నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. ఇక్కడి నేతల తీరు ఎవరికీ వారే యమునా తీరే అన్న చందంగా ఉంది. ఇటీవల బెల్లంపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఓ కార్యక్రమంలో పొడచూపిన గ్రూపు విభేదాల నేపథ్యంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి గ్రూపు రాజకీయాలకు అవకాశం ఇవ్వొద్దని అందరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. మండలంలోని మాదారం టౌన్ షిప్ ఐఎన్టీయూసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరగగా, తాండూరు మండల కేంద్రం ఐబీలో పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. దీంతో తటస్థంగా ఉన్న కార్యకర్తలు ఏ కార్యక్రమానికి హాజరు కావాలో తెలియక అయోమయానికి గురయ్యారు.

## కేస్లాపూర్ రహదారులు అస్తవ్యస్తం

**ఇంద్రవెల్లి :** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోబా జాతరకు వచ్చే భక్తులకు రహదారి కష్టాలు తప్పేలా లేవు. జనవరి 18న నాగోబా మహాపూజకు మెస్రం వంశీయులు సిద్ధం అవుతున్నారు. ఎడ్లబండి ప్రచారం నిర్వహించి ఈనెల 29ని కేస్లాపూర్ చేరుకోనుండగా.. 30వ తేదీన గంగాజలం సేకరణకు మెస్రం వంశీయులు బయలుదేరనున్నారు. మహాపూజలతోపాటు జాతర నిర్వహణ సమయం దగ్గర పడుతున్నా అధికారులు రోడ్లకు మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మెస్రం వంశీయుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ముత్నూర్ నుంచి కేస్లాపూర్ మీదుగా దస్నాపూర్ వరకు ఉన్న బీటీ రోడ్డు అడుగడుగున గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది. ఈ రోడ్డు మార్గం నుంచి నిత్యం వందలాది మంది భక్తులతోపాటు మెస్రం వంశీయుల కుటుంబాలు, ప్రజలు ప్రయాణిస్తుంటారు. అడుగడుగున గుంతలు ఉండడంతో ప్రయాణికులు వణికిపోతున్నారు. ప్రభుత్వం రోడ్డు వెడల్పుతోపాటు మరమ్మతులకు రూ. 15 కోట్లు మంజూరు చేసినా, అధికారులు ఇప్పటివరకు పనులు ప్రారంభించ లేదు. కేస్లాపూర్ నుంచి హర్కాపూర్ ఎక్స్‌రోడ్డు వరకు ఉన్న మట్టి రోడ్డు కంకర తెలింది. ప్రమాదకరంగా గుంతలు ఏర్పడ్డాయి.

## గోదావరిఖని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో ‘అపూర్వ’ కలయిక

**ఫర్టిలైజర్ :** హాయ్ రాజేష్.. ఏంట్రా ఇలా మారిపోయావ్%ా% అస్సలు గుర్తు పట్టలేదు తెలుసా..ఇలాంటి పలకరింపులతో ఆ పూర్వ విద్యార్థులు మంత్రముగ్ధులయ్యారు. 25 యేళ్ల తర్వాత ఒకరికొకరు కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఒకరి మంచి చెడు ఒకరు తెలుసుకొని ఆనందంగా గడిపారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో 1999లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఈమేరకు ఆదివారం స్థానిక ఓ ఫంక్షన్ హాలులో పూర్వ సమ్మేళనం ద్వారా అంతా ఒకే వేదికపై కలుసుకొని మైమరచిపోయారు. చిన్ననాడు తరగతి గదిలోని జ్ఞాపకాలను నెమరువేసుకొని సిల్వర్ జూబ్లీ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. చదువు నేర్పిన పూర్వ గురువులను కృతజ్ఞతగా శాలువాలతో సన్మానించారు.



# అఖిల్ 'లెనిన్'పై కీలక అప్‌డేట్.. న్యూ ఇయర్ కానుకగా ఫస్ట్ సింగిల్?

అక్కినేని యంగ్ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'లెనిన్' పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'వినరో భాగ్యం విష్ణుకథ' ఫేమ్ మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్లపై నాగవంశీ, అక్కినేని నాగార్జున సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌తోనే అఖిల్ ఈ సినిమాలో విభిన్నమైన మాస్ పాత్రలో కనిపించబోతున్నాడని క్లారిటీ ఇచ్చారు మేకర్స్. అయితే ఆ తర్వాత సినిమా నుంచి ఎలాంటి అప్డేట్స్ రాకపోవడంతో షూటింగ్ స్టేటస్, రిలీజ్ టైమ్‌లైన్‌పై అభిమానుల్లో సందేహాలు నెలకొన్నాయి. సోషల్ మీడియాలోనూ ఏదొక అప్‌డేట్ ఇవ్వాలని అక్కినేని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో తాజాగా నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో కీలక అప్‌డేట్ ఇచ్చారు. అడగకుండానే మాట్లాడిన ఆయన, మరికొద్ది రోజుల్లోనే 'లెనిన్' ఫస్ట్ సింగిల్ విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం అని తెలిపారు. అంతేకాదు, సినిమా అవుట్‌పుట్ చాలా బాగా వస్తోందని, వచ్చే ఏడాది మార్చిలో మూవీని విడుదల చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు.నాగవంశీ వ్యాఖ్యలతో అక్కినేని అభిమానుల్లో జోష్ పెరిగిపోయింది. నిర్మాత మాటల్ని బట్టి చూస్తే అఖిల్ కెరీర్‌లో ఇదే ఫస్ట్ బ్లాక్‌బస్టర్ అవుతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. న్యూ ఇయర్ కానుకగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేస్తారని అంచనాలు వినిపిస్తున్నాయి. మరి ఈ రెండు మూడు రోజుల్లో 'లెనిన్'కు సంబంధించిన అధికారిక ప్రకటన వస్తుందా? అఖిల్ నుంచి మాస్ సర్ప్రైజ్ ఎప్పుడు వస్తుందో చూడాలి. కాగా, అఖిల్ కెరియర్‌లో ఇప్పటి వరకు మంచి హిట్ ఒక్కటి లేదు. పెళ్లి తర్వాత అఖిల్ నుండి వస్తున్న తొలి చిత్రం ఇదే కాగా, ఈ మూవీతో మనోడు మంచి హిట్ దక్కించుకుంటాడా, అక్కినేని ఫ్యాన్స్‌కి న్యూ ఇయర్‌లో మంచి ట్రీట్ ఇస్తాడా అనేది చూడాలి.

# అద్భుతమైన కంటెంట్‌తో 'ఓ అందాల రాక్షసి' స్టోరీ




దర్శకుడిగా, హీరోగా, సంగీత దర్శకుడిగా, షెరాజ్ మెహదీ అందరినీ ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన 'ఓ అందాల రాక్షసి' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంలో విహాన్షి హెగ్డే, కృతి వర్మలు హీరోయిన్లుగా నటించారు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్ మీద సురీందర్ కౌర్ నిర్మాతగా తెరకెక్కించిన ఈ మూవీ జనవరి 2న రాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. షెరాజ్ మెహదీ మాట్లాడుతూ .. "ఓ అందాల రాక్షసి' మూవీని జనవరి 2న భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నాను. కొత్త ఏడాదిలో ఓ మంచి సినిమా వస్తుంది. ఈ మూవీలో కృతి వర్మ, విహాన్షి హెగ్డే, నేహా దేశ్ పాండే, అఖిల, గీతా రెడ్డి, స్నేహా, ప్రియా దేశ్ పాల్, సుమన్ గారు, తమ్మారెడ్డి భరద్వాజ్ ఇలా చాలా మంది అద్భుతమైన పాత్రల్ని పోషించారు. మంచి కంటెంట్‌తో రాబోతోన్న ఈ సినిమా ఆడియెన్స్‌కి ఒక్క నిమిషం కూడా బోర్ కొట్టదు. సందేశాత్మక కథతో ఎంటర్టైనింగ్‌గా ఉంటుంది. ఇందులోని ట్విస్ట్‌లు అద్భుతంగా ఉంటాయి. అమ్మాయిలకు నచ్చే చిత్రం అవుతుంది' అని అన్నారు. కథ, మాటల రచయిత భాష్య శ్రీ మాట్లాడుతూ .. "ఓ అందాల రాక్షసి' సినిమాకు కథను, మాటల్ని రాశాను. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఓ మంచి ఫీల్‌తో బయటకు వస్తారు. నేటి తరం ఆడపిల్లలు ఎలా ఉండాలనే కాన్సెప్ట్‌తో ఈ మూవీని చేశాం. మా హీరో షెరాజ్ అద్భుతంగా నటించారు. డైరెక్టర్‌గా, మ్యూజిక్ డైరెక్టర్‌గా, హీరోగా ఇందులో మ్యాజిక్ చేశారు. కృతి వర్మ హిందీలో చాలా ఫేమస్. విహాన్షి చాలా అద్భుతంగా నటించారు. ఈ చిత్రం ప్రేక్షకులందరికీ నచ్చుతుంది. జనవరి 2న ఈ మూవీని అందరూ చూడండి' అని అన్నారు.



# యశ్ టాక్సిక్‌లో మరో హాట్ బ్యూటీ.. ఎలిజబెత్‌గా బాలీవుడ్ స్టార్ హీరోయిన్


'రాకింగ్ స్టార్' యశ్ నటిస్తున్న 'టాక్సిక్' సినిమాలో చాలా మంది ఆర్టిస్టులు నటిస్తున్నారు. సినిమా విడుదలకు ఇంకా చాలా రోజులు మిగిలి ఉంది. అయితే ప్రమోషన్లు మాత్రం విస్తృతంగా చేస్తున్నారు. ఈ సినిమాలోని నటీనటుల పాత్రలను ఒక్కొక్కటిగా పరిచయం చేస్తున్నారు. యష్ తో పాటు , ఈ సినిమాలో చాలా మంది ప్రముఖ ఆర్టిస్టులు నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ కియారా అద్వానీ, హ్యూమా ఖురేషి తదితర స్టార్స్ ఈ పాన్ ఇండియా ప్రాజెక్టులో భాగం కానున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి హుమా ఖురేషి పాత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. 'టాక్సిక్' సినిమాలో ఎలిజబెత్ పాత్రలో హుమా ఖురేషి నటిస్తోంది. పేరుకు తగ్గట్టుగానే ఈ పాత్ర చాలా రిచ్ గా ఉంది. గ్లామరస్ డ్రెస్ వేసుకుని రెట్రో లగ్జరీ కారు ముందు నిలబడి ఉన్న హుమా ఖురేషి లుక్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇది చూసిన తర్వాత ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

'టాక్సిక్' సినిమాను కన్నడ, ఇంగ్లీషు భాషల్లో ఒకేసారి నిర్మిస్తున్నారు. దీనిని ఇతర భాషల్లోకి డబ్ చేస్తున్నారు. 'కె.వి.ఎన్. ప్రొడక్షన్స్' ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. యష్, నయనతార, కియారా అద్వానీ, అక్షయ్ ఒబెరాయ్, తారా సుతారియా, టోవినో థామస్, రుక్మిణి వసంత్ తదితరులు ఈ సినిమాలో నటిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం నటి కియారా అద్వానీ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. ఈ సినిమాలో ఆమె నదియా పాత్రను పోషిస్తోంది. గీతు మోహన్‌దాస్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'కేజీఎఫ్: చాప్టర్ 2' తర్వాత యష్ అంగీకరించిన సినిమా ఇది కాబట్టి, 'టాక్సిక్' పై చాలా అంచనాలు ఉన్నాయి.




# మన శంకర వరప్రసాద్ గారు నుండి స్పెషల్ పోస్టర్..


సంక్రాంతి రేసులో మెగాస్టార్ చిరంజీవి స్పీడ్ మరింత పెంచారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్టైనర్ 'మన శంకరవరప్రసాద్ గారు' పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదలకు సమయం దగ్గరపడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్లను దూకుడు పెంచింది. తాజాగా మూవీ రిలీజ్‌కి కేవలం 15 రోజుల సమయం మాత్రమే ఉందని తెలియజేస్తూ ప్రత్యేక పోస్టర్ విడుదల చేసింది. ఇందులో చిరు కొబ్బరి బోండం తాగుతూ స్టైలిష్ లుక్‌లో కనిపించారు. ఈ పోస్టర్ మెగా ఫ్యాన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. చిరు ఫ్యాన్స్ ఈ పోస్టర్‌ని సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే అమెరికాలో ఈ సినిమా బుకింగ్స్ అధికారికంగా ఓపెన్ చేసినట్లు మేకర్స్ ఇటీవల ప్రకటించారు. ఈ చిత్రానికి సంబంధించిన యూఎస్ ప్రీమియర్స్ జనవరి 11న అత్యంత గ్రాండ్‌గా నిర్వహించనున్నారు. సంక్రాంతి పండుగకు ముందే బాక్సాఫీస్ బజ్ స్టార్ట్ కావాలనే ఉద్దేశంతో మేకర్స్ ఈ ప్లాన్ చేశారు. పండగ మూడ్‌ను సెట్ చేసేలా ప్రీమియర్స్‌ను డిజైన్ చేయడంతో ఓవర్సీస్‌లో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ సరిగామ సినిమాస్ ఈ చిత్రాన్ని విదేశాల్లో భారీ స్థాయిలో రిలీజ్ చేస్తోంది. . అనిల్ రావిపూడి మార్క్ కామెడీకి చిరంజీవి మాస్ ఇమేజ్, కామెడీ టైమింగ్ కలిస్తే వచ్చే ఎంటర్‌టైన్‌మెంట్‌పై ట్రేడ్ వర్గాల్లోనూ భారీ అంచనాలు ఉన్నాయి. 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి నుంచి వస్తున్న పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ కావడంతో ఈ సినిమాపై బజ్ మామూలుగా లేదు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం ఇప్పటికే మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఇప్పుడు ఓవర్సీస్ బుకింగ్స్ ఓపెన్ కావడంతో రికార్డుల వేట మొదలైనట్లే అని అభిమానులు భావిస్తున్నారు. జనవరి 11న ప్రీమియర్స్‌తోనే సినిమా రేంజ్ ఏంటో తేలిపోతుందని ట్రేడ్ విశ్లేషకులు అంటున్నారు.




# డీసెంట్ టాక్‌తో దూసుకెళ్తున్న 'ఛాంపియన్' 10 కోట్ల దిశగా స్పోర్ట్స్ డ్రామా

యంగ్ హీరో రోషన్ మేక హీరోగా నటించిన లేటెస్ట్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' బాక్సాఫీస్ వద్ద నిలకడగా పరుగులు పెడుతోంది. విడుదలైన మొదటి రోజు మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ, ఆ తర్వాత వర్డ్ ఆఫ్ మౌత్‌తో కలెక్షన్లు మెరుగుపడ్డాయి. మూడు రోజుల్లోనూ డీసెంట్ వసూళ్లు సాధిస్తూ సినిమాపై మంచి బజ్ కొనసాగుతోంది. మూవీ టీం వెల్లడించిన వివరాల ప్రకారం, 'ఛాంపియన్' చిత్రం మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.8.89 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ సందర్భంగా "ఛాంపియన్ థియేటర్లలో అదే జోష్ కొనసాగిస్తోంది" అంటూ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్ డే ప్రపంచవ్యాప్తంగా రూ.4.50 కోట్లు, రెండో రోజు రూ.2.40 కోట్లు రాబట్టిన సినిమా, మూడో రోజు కూడా అదే స్థాయిలో కలెక్షన్లు నమోదు చేసింది. వీకెండ్ ముగిసేలోగా లేదా సోమవారం నాటికి రూ.10 కోట్ల మార్క్ దాటే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ చిత్రంలో రోషన్ సరసన అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించగా, వీరిద్దరికీ ఇదే తొలి సినిమా కావడం విశేషం. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో, ఒకప్పటి హీరో నందమూరి కల్యాణ్ చక్రవర్తి 'రాజి రెడ్డి' పాత్రలో ఆకట్టుకున్నారు. అలాగే అర్చన, కోవై సరళ, వెన్నెల కిశోర్, నరేష్, ప్రకాష్ రాజ్, రచ్చ రవి, హైపర్ ఆది, సంతోష్ ప్రతాప్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించారు. జీ స్టూడియోస్ సమర్పణలో, స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిలిం బ్యానర్లపై ఈ సినిమాను నిర్మించారు. నిర్మాతగా స్వప్న దత్ వ్యవహరించారు. సంగీతం మిక్కీ జే మేయర్ అందించగా, ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కు మంచి స్పందన వస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ప్రజలు భయంతో బతుకుతున్న కాలం నేపథ్యంలో కథ నడుస్తుంది.

# నా కులం చూసి హీరోగా తీసేశారు : రవికృష్ణ



సీరియల్ నుంచి సినిమాల్లోకి వచ్చిన నటుడు రవికృష్ణ. మొగలిరేకులు సీరియల్‌తో బుల్లితెరకు పరిచమైన రవికి బిగ్‌బాస్ షోతో మరింత గుర్తింపు వచ్చింది. షో నుంచి బయటకు వచ్చిన తర్వాత సినిమా చాన్స్‌లు వచ్చాయి. విరూపాక్ష సినిమా రవి కెరీర్‌ని మలుపు తిప్పింది. ఆ తర్వాత రవి వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. ఇటీవల విడుదలైన దండోరాలో కీలక పాత్ర పోషించాడు. కులం నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రవి..తక్కువ కులానికి చెందిన యువకుడిగా నటించాడు. అగ్ర కులానికి చెందిన అమ్మాయితో ప్రేమలో పడి.. ఆమె కులం వాళ్ల చేతిలో హత్యకు గురవుతాడు. సినిమా ప్రేక్షకులు రవి నటనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఇలాంటి పాత్రల్లో నటించే అవకాశం కోసం చాలా కష్టపడాల్సి వచ్చిందంటున్నారు రవి. దండోరా సినిమాలో మాదిరే తాను కూడా కుల వివక్షకు గురయ్యాడట. తన కులం చూసి సినిమా చాన్స్‌లు ఇవ్వలేదట. తాజాగా ఓ యూట్యూబ్ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో? రవి తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన ఇబ్బందుల గురించి వివరించాడు. 'మాది విజయవాడ. మిడిల్ క్లాస్ ఫ్యామిలీ నుంచి వచ్చాను. నా కంటే ముందు మా ఫ్యామిలీ నుంచి ఒక్కరు కూడా ఇండస్ట్రీలోకి రాలేదు. నాకు సినిమాలంటే పిచ్చి. కానీ ఇండస్ట్రీ ఎక్కడ ఉంటుందో కూడా తెలియదు. ఇంటర్ పూర్తయ్యాక సినిమాల్లోకి వెళతా అంటే..ఇంట్లో తిట్టారు. దీంతో డిగ్రీ చేసి.. సినిమాల్లోకి వచ్చాడు. సినిమా ఇండస్ట్రీ హైదరాబాద్‌లో ఉంటుందని తెలియక..చెన్నై వెళ్లాను. అక్కడ ఓ సీరియల్‌కి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశా. కొన్నాళ్ల తర్వాత వాళ్లే ఓ తెలుగు సీరియల్ చేస్తే..అందులో నటించాడు. అది మూడు నెలలకే ఆగిపోయింది. ఆ తర్వాత తెలుగు ఇండస్ట్రీ హైదరాబాద్‌లో ఉంటుందని తెలుసుకొని.. ఇక్కడకు వచ్చాడు. మా మేనత్త వాళ్ల ఇంట్లో ఉంటూ.. అవకాశాల కోసం తిరిగాను.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com